ANDHRA BHOOMI
HYDERABAD ANDHRA PRADESH
Resort: Bhagat — 76980
Office — 76244
ఉదయం ** Regd. A-309
LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి చందాలు

	పోస్టు ద్వారా	పోస్టు ద్వారా	విడిగా కొంటే
	రు.	రు.	రు.
సంవత్సరానికి	30-60	30-00	36-00
అర్ధ సంవత్సరానికి	15-30	16-00	20-00
మూడు నెలలకు	7-65	8-50	10-50
ఒక నెలకు	2-55	—	—

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

రుచికరమైన భోజనం
* శాండూరి చికెన్
* రుచికరమైన మొగలాయ్ పంజాబీ వంటకాలు
* మనోల్లాసకరమైన వివిధ రకాల మధు పానీయాలు
రాజ్ కమల్
హోటల్ అండ్ బార్
నిజాంపాహి రోడ్ - హైదరాబాద్
వివిధ రకాలైన దేశీయ విదేశీయ మధు పానీయాలకై
రీగల్ వెన్ స్టోర్స్
సందర్శించండి
బేగమ్‌బజార్ - హైదరాబాద్

111104

సంపుటి 5 : సంచిక 167 * సికిందరాబాద్ 20-3-1965 శనివారం * 6 పేజీలు : 7 పైసలు

విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చడానికి రాష్ట్రం ప్రాతకూల్యం

కైరాన్ హత్యకేసులో అనుమానితుడు జాగిర్‌సింగ్ అరెస్టు

కైరూన్, మార్చి 19 (యు ఎన్.ఐ)

కైరాన్ హత్యకేసులో అనుమానితుడైన జాగిర్ సింగ్ కైరాన్‌ను రాజస్థాన్‌లో అరెస్టుచేసినట్టు పోలీసులు నేటి మధ్యాహ్నం వెల్లడించారు.

బుడి ఖిల్లాలోని కిబ్బూరియా గ్రామంలో మూడురోజులక్రితం అరెస్టు జరిగింది. అంబాలా పోలీసులు ఇచ్చిన సమాచారంమీద జాగిర్ సింగ్ కైరాన్‌ను అరెస్టుచేశారు.

జాగిర్‌సింగ్ ఇంటిమీద పోలీసులు 38సైజు రివాల్వరును స్వాధీనం చేసుకున్నారు. ఈ రివాల్వరుకు లైసెన్సు లేదు.

జాగిర్‌సింగ్ మాజీ ముఖ్యమంత్రి కైరాన్‌కు బంధువైనదీ లేనిదీ చెప్పలేక జోకువున్నారు. జాగిర్ సింగ్ వయస్సు 30పైన 40లోపు ఉంటుంది. తండ్రిపేరు ఖాన్ సింగ్.

పోలీసులు అరెస్టుచేయడానికి వెళ్ళినప్పుడు జాగిర్ సింగ్ ఇంట్లోలేదు. హోటల్‌లో ఉండగా అరెస్టు చేసారు.

జాగిర్ సింగ్‌ను పంజాబ్ పోలీసులకు అప్పగిస్తారని ఉన్నతాధికారులు తెలియజేస్తున్నారు.

అరెస్టు వార్తను ముఖ్యమంత్రి శ్రీ సుఖాడియాకూడా ధృవపరిచారు. ఏజే జాగిర్ సింగ్‌కు మాజీ ముఖ్యమంత్రి కైరాన్ హత్యతో సంబంధం ఉన్నదీ లేనిదీ తాను చెప్పజాలనని. అతడిని ప్రశ్నిస్తున్నారని సుఖాడియా తెలియజేసారు

కైరాన్ హత్యకేసు రహస్యం కొంతవరకు భేదించబడినదని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ రామ్‌కిషన్ నేడు చండీగఢ్‌లో పత్రికా ప్రతినిధులకు చెప్పారు. వివరాలను సమయం వచ్చినప్పుడు చెబుతానని ఆయన అన్నారు.

రుమేనియా అధ్యక్షుడు జార్జియా-డేజ్ మృతి

బుఖారెస్టు మార్చి 19 (ఎ ఎఫ్. .)

రుమేనియా అధ్యక్షుడు, కమ్యూనిస్టు పార్టీ నాయకుడు అన జార్జి జార్జియా డేజ్ నేడు మృతిచెందారు. ఆయన వయస్సు 63 సంవత్సరాలు.

అసెంబ్లీలో ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19

విద్యను ఉమ్మడి జాబితాలో చేర్చాలన్న కేంద్ర విద్యామంత్రి ప్రతిపాదనను రాష్ట్రప్రభుత్వం వ్యతిరేకిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ముఖ్యమంత్రి పై ప్రకటనచేశారు.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య మాట్లాడుతూ ఇంతటి సాహసోపేతమైన చర్యకొన్నందుకు శ్రీ బ్రహ్మానందరెడ్డిని అభినందించారు. కేంద్రమంత్రి ప్రతిపాదనకు పంజాబ్ ప్రభుత్వం అంగీకరించినదని అయినా రాష్ట్రప్రభుత్వం మళ్ళీ తన విధానాన్ని మార్చుకొనరాదని శ్రీ వావిలాల హెచ్చరించారు.

"ఈ నిర్ణయానికి కట్టుబడి ఉండడానికి నా శాయశక్తులా ప్రయత్నించగలను"ని ముఖ్య మంత్రి హామీఇచ్చారు

ఇండియాలో టోక్యో, న్యూయార్క్ నగరాలు

హైదరాబాద్, మార్చి 19

"న్యూయార్క్, లండన్, టోక్యో భారతదేశంలోని కొన్ని ప్రధాన నగరాలు"రాష్ట్రపబ్లిక్ సర్వీస్ కమిషన్ గత సంవత్సరం నిర్వహించిన బి. ఎ. (ఆనర్స్) స్థాయి పరీక్షలో కొందరు అభ్యర్థులు ఇచ్చిన సమాధానం ఇది.

మరికొందరు,"ఉత్తరప్రదేశ్", "బిహార్"లను నగరాలుగా పేర్కొన్నారు.

నేడు అసెంబ్లీకి సమర్పించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ నివేదికలో విద్యార్థుల లోకజ్ఞానం స్థాయి తోచనీయంగా ఉందని పేర్కొన్నారు.

ఢిల్లాద్ టాకీస్‌వద్ద ఘర్షణ నివారణ

హైదరాబాదు, మార్చి 19 (ఏ.యన్.యస్)

ఉప రిజర్వు పోలీసు ఇన్స్పెక్టర్ గారిలో ఖాళీమంటాలను ప్రేల్చి జవాన్ని చెదరగొట్టడం ద్వారా గత రాత్రి ఢిల్లాద్ టాకీస్‌వద్ద రెండు ముఠాల మధ్య జరిగిన ఘర్షణను, రక్తపాతాన్ని దారి తీయకముందే నివారించగలిగారు.

ఈ రెండు ముఠాలలో ఒక ముఠా సుల్తాన్ బజారుకు. మరొక ముఠా బేగంబజారుకు చెందినదనీ, 17వ తేదీ రాత్రి రాయల్ టాకీస్ వద్ద సినిమా టికెట్ల అమ్మకం వద్ద జరిగిన తగాదా క్రమంగా పెరిగి ఘర్షణకుదారితీసిందనీ బేగంబజారుకు చెందిన ముఠా నిన్న రాత్రి సుల్తాన్ బజారుకు చెందిన ముఠాపై దాడిజరపడంతో ఘర్షణ ప్రారంభమయిందనీ ఈ ఘర్షణను నివారించడానికై వచ్చిన పోలీసులు రెండు ముఠాలవారు చిక్కుకొనిపోయి వారిని ఈ ముఠాలు రువ్వుతూన్న రాళ్ళు పోడానీసాలు తగిలి కొందరు పోలీసులు గాయపడ్డారని పరిస్థితిని అదుపులోకి తీసుకొనిరావడానికి రిజర్వు పోలీసు ఇన్స్పెక్టర్ ఖాళీ మంటాలు పేల్చారని తెలుస్తున్నది.



నేడే నగరానికి ప్రధాని రాక

హైదరాబాద్, మార్చి 19

ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి రేపు సాయంత్రం నగరానికి వచ్చినప్పుడు ఘనమైన స్వాగతమివ్వడానికి అధికార అనధికార సంస్థలు భారీ ఎత్తున ఏర్పాట్లు చేస్తున్నాయి.

శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ప్రధాని పదవి స్వీకరించిన తర్వాత మొదటి పౌరిగా నగరానికి వస్తున్నారు.

విమానాశ్రయంతో ప్రారంభించి ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి ప్రయాణం చేసే దారి పొడవునా ఆకర్షణీయమైన స్వాగత ద్వారాలు నిర్మిస్తున్నారు. సాయంత్రం పొద్దుపోయేవరకు వేలాది ప్రజలు ఈ ద్వారాలను అలంకరించడంలో నిమగ్నులై ఉన్నారు, రోడ్లకు ఇరువైపులా పతాకాలు, తోరణాలు ఏర్పాటుచేస్తున్నారు.

ప్రధాని విమానాశ్రయం చేరిన సమయంలో విమానాశ్రయంవద్ద అడ్మిని స్ట్రేటివ్ కాలేజినద్ద రాష్ట్రపతిరోడ్ పై టాంక్‌బండ్ రోడ్‌పై దారిపొడవునా ఘనమైన స్వాగతమివ్వాలనీ, సాయంత్రం 5-30 గంటలకు నిజాంకాలేజీ మైదానంలో జరిగే బహిరంగసభకువేల సంఖ్యలో హాజరు కావాలని మేయర్ శ్రీ శ్యామ్‌రావు నగర కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎర్రం సత్యనారాయణ నగర ప్రజలకు విజ్ఞప్తిచేశారు.

ప్రధానిశాస్త్రి రేపు అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజినిసందర్శిస్తారు రాజేంద్రనగర్‌లో వ్యవసాయ విశ్వవిద్యాలయానికి ప్రారంభోత్సవం చేస్తారు.

రష్యా వ్యోమగాములు క్షేమంగా తిరిగిరాక

చంద్రమండలానికి మానవయాత్ర అచిర భవిష్యత్‌లో సాధ్యమని శాస్త్రజ్ఞుల ఆశాభావం

మాస్కో మార్చి 19 (పి. టి. ఐ)

విశ్వాంతరాళంలో మహాద్భుత యాత్ర చేసిన సోవియట్ వ్యోమ గాములు బెలియేవ్, లియోనోవ్ సురక్షితంగా తిరిగి వచ్చారు.

రోదసీ నౌక వోస్కాడ్-2 మాస్కో కాలమానం ప్రకారం మధ్యాహ్నం పన్నెండు గంటల రెండు నిమిషాలకు (భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం రెండు గంటల ముప్పది రెండు నిమిషాలు) నేల మీదకు దిగినట్టు సోవియట్ వార్తా సంస్థ 'టాస్' ప్రకటించింది.

ఉరల్ పర్వత శ్రేణికి పశ్చిమ వైపున గల పెర్మ్ అనే చోట రోదసీ నౌక దిగినది

వోస్కాడ్ నౌకను కర్నల్ బెలియేవ్ అవసరమైన మీటలను నొక్కి భూమిమీదకు తీసుకువచ్చారు.

కర్నల్ బెలియేవ్ లెఫ్టినెంట్ కర్నల్ అలెక్ లియొనోవ్ కులాసాగా ఉన్నట్టు 'టాస్' వార్తా సంస్థ ప్రకటించింది. ప్రయోగంద్వారా నిర్వర్తించదలచిన వైజ్ఞానిక కార్యక్రమం విజయవంతంగా ముగిసినట్టు ప్రకటనలో పేర్కొన్నారు. చిక్కులతో కూడిన పరిశోధన ఫలించినదని వివరించారు. నౌక చేరించిన సమాచారాన్ని పరిశీలిస్తున్నట్టు 'టాస్' తెలియజేసింది

వ్యోమగాములు సురక్షితంగా తిరిగి వచ్చినట్టు మాస్కో రేడియో శుభవార్త ప్రకటించిన వెంటనే సోవియట్ పౌరులు గుంపులు గుంపులుగా రెడ్ స్క్వేర్‌లో చేరి ఆనందోత్సవాలు జరుపుకున్నారు.

లియొనోవ్ సాధించిన విజయం సోవియట్ శాస్త్రజ్ఞులకు ఎంతైనా హర్షం కలిగించింది.

"అచిర భవిష్యత్తులో" మానవుడు చంద్రమండలం చేరడానికి ఉద్దేశించిన కార్యక్రమాలకు నిన్నటి ప్రయోగం అత్యంత ఉపయోగకరమని అనుకుంటున్నారు.

తరవాత ఘట్టం చంద్రమండలం

(మిగతా రెండవ పేజీలో)

"నాంపల్లి ఉప ఎన్నికలో కాంగ్రెస్ ఓటమి లజ్జాకరం"

సిటీ కాంగ్రెస్ నాయకులపై పి. సి. సి. అధ్యక్షుని నిశిత విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19

నగర మునిసిపల్ కార్పొరేషన్‌కు నాంపల్లి నియోజకవర్గం నుండి జరిగిన ఉపఎన్నికలో కాంగ్రెసు అభ్యర్థి ఓడిపోవడం "సిగ్గుచేటు" అంటూ పి.సి.సి అధ్యక్షుడు శ్రీ పి. తిమ్మారెడ్డి నేడు నగర కాంగ్రెస్ నాయకులనుతీవ్రంగా విమర్శించారు.

శ్రీ తిమ్మారెడ్డి తన సహజ ఖండితవాద ధోరణిలో నగరకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎర్రంసత్యనారాయణతోను మేయర్ శ్రీ శ్యామరావుతోను "ఈ ఎన్నికపరితం పాశికంగామీపై అనిశ్వాస ప్రకటన"అని స్పష్టంగా చెప్పివేశారు.

"ఈ నగర కాంగ్రెస్ పెద్దలు యం. యల్. ఏ. లు యం. యల్. సి. లు మొత్తం 16 మంది ఎప్పుడు చూసినా సెక్రటేరియట్‌లో పైరవీలు చేసుకొంటూ తిరుగుతుంటారు. 4000 మంది వోటర్లుగల చిన్నపాటి నియోజకవర్గంలో ఎన్నికకోసం కావలసిన నిధులను, కార్యకర్తలను సమకూర్చలేక పోయారు"అని "ఇలాంటి వాళ్లు కాంగ్రెసు వాదులుగా చెప్పుకోవడానికి కూడా అర్హులుకారు"అనికూడా శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

నగర కాంగ్రెసు కమిటీ ఆఫీసులో మహిళా విభాగాన్ని ప్రారంభిస్తూ శ్రీ తిమ్మారెడ్డి పట్టణ కాంగ్రెస్ పెద్దలను పైవిధంగా దుయ్యబట్టారు.

ఈ సందర్భంగా జరిగిన సమావేశానికి నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఎర్రం సత్యనారాయణ అధ్యక్షత వహించారు.

ఓటమికి ముఠాలు కారణమని ఎర్రంవాదన

శ్రీ తిమ్మారెడ్డి ప్రసంగంపై శ్రీ ఎర్రం సత్యనారాయణ తన అభిప్రాయాలను ప్రకటిస్తూ పార్టీలో ఈనాడున్న ముఠా రాజకీయాలు, క్రమశిక్షణరాహిత్యమే ఓటమికి కారణాలని అన్నారు. ఏమైనా కాంగ్రెస్ అభ్యర్థి ఓడిపోవడం మాత్రం అవమానకరమేనని ఆయన అంగీకరించారు.

గత మునిసిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ కలసికట్టుగా కృషిచేసి బ్రహ్మాండమైన విజయం సాధించినదని, నాటి పరిస్థితులకు నేటి పరిస్థితులు పూర్తి భిన్నంగా ఉన్నాయని ఆయన అన్నారు.

పి.సి.సి. అధ్యక్షులు గత్యాన్ని ఆధరించి ఓటమికి బాధ్యులెవరో తమగోని, ఎంత పెద్దవారైనప్పటికీ వారిపై చర్యలు గైకొనాలని నగరకాంగ్రెస్ అధ్యక్షుడు అభ్యర్థించారు.

నగరంలోఉన్న పెద్ద పెట్టుబడిదారుల నుండి నిధులు పోగుచేసి ఒక బహిరంగ పట్టణ కాంగ్రెస్ కమిటీకి కావలసిన ఇతర అవసరాలు, ఆ నియోజకవర్గంలో భవనం సమకూర్చవలసిందిగా శ్రీ తిమ్మారెడ్డి నగర కాంగ్రెస్ నాయకులకు సూచించారు.

(మిగతా రెండవ పేజీలో)

కూచ్ బిహార్‌లో పాకిస్తాన్ కాల్పుల కొనసాగింపు

శతఘ్నులు, నాటుబాంబులు ఉపయోగిస్తున్నారని లోక్‌సభలో స్వరణ్ సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 19 (పి.టి.ఐ)

కూచ్ బిహార్ సరిహద్దులలో దహగ్రామ్‌కు సమీపంగా కొన్ని ప్రదేశాలలో పాకిస్తాన్ సైనికుల కాల్పులు నేడు మూడవరోజు కూడా తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నవని నేడు లోక్‌సభలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ చెప్పారు.

పాకిస్తాన్ సైనికులు శతఘ్నులు, నాటుబాంబులను ఉపయోగిస్తున్నారనీ, భారత సరిహద్దు గస్తీ పోలీసులు ఎదురు కాల్పులు జరుపుతున్నారని చెప్పారు. అక్కడ పరిస్థితి ఉద్రిక్తంగా ఉందని అన్నారు.

ఈ విషయంపై పలువురు సభ్యులు అడిగిన వాయిదా తీర్మానం. కాల్ అటెన్షన్ తీర్మానాలకు సమాధానంగా స్వరణ్ సింగ్ సభలో ప్రకటనచేస్తూ ఈ వివరాలు తెలిపారు. అన్ని తీర్మానాలను స్పీకర్ తోసి పుచ్చడం జరిగింది.

మెక్లీ గంజ్ ప్రాంతంలో కాల్పుల కొనసాగింపు

అగర్తలా, మార్చి 19

కూచ్ బిహార్ జిల్లా మెక్లీ గంజ్ ప్రాంతం తూర్పు పాకిస్తాన్ సైనిక దళం సైనికులు గత రాత్రి నేటిఉదయం ఉండి ఉండి కాల్పులుజరుపుతూనే ఉన్నారని ఇక్కడకు అందిన వార్తల ద్వారా తెలుస్తున్నది సైనిక దళం సైనికుల వెనుక అండగా పాకిస్తాన్ సైనికులు నిలిచి ఉన్నారని అదే వార్తలు పేర్కొంటున్నాయి.

కశ్మీరు సంగతి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి పోలీసు ఇన్స్పెక్టర్ జనరల్‌తో కలసి నేడు విమానం మెక్లీ గంజ్ వెళ్ళి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు

టీస్టా-పోయస్టీ ప్రాంతంలో పాక్ సైనికుల కాల్పులలో భారత సాయుధ పోలీసులు ఇద్దరు గాయపడ్డారని వార్తలు పేర్కొంటున్నాయి సాయుధులైన పాకిస్తానీయులు భారతగ్రామాలలో ప్రవేశించి, సివిలియన్ వ్రణాలపై దాడులు జరుపుతున్నారని వార్తలు అందాయి.

అస్సాంలోని తూర్పు పాకిస్తాన్ సరిహద్దులకు దక్షిణ సరిహద్దులో తూర్పు పాకిస్తాన్ సైనిక దళాన్ని కేంద్రీకరిస్తున్నట్టు తెలియ వచ్చింది.

హైకోర్టు
సిగరెట్లు

నిరుపమానమైనవి
తయారు చేయువారు
ది వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ లిమిటెడ్
హైదరాబాద్ (ఆంధ్ర ప్రదేశ్)

పంచాంగం

శనివారం, మార్చి 20

స్వస్తి శ్రీ చాంద్రమాన క్రోధినామ సంవత్సర ఫాల్గుణ కృష్ణ తదియ మధ్యాహ్నం గం. 12-59 నిం॥ వరకు, తదుపరి చవితి స్వాతి రాత్రి (తెల్లవారు జామున), గం. 3-32 నిం॥ వరకు; తర్వాత వేశాఖ వర్జ్యము ఉదయం గం 10-13 నిం॥ నుండి గం. 11-51 నిం॥ వరకు.

ఉదయము:- ప్రయాణములకూ, ఉద్యోగ ప్రయత్నములకూ, వ్యాపార సంబంధ విషయములకూ బంధుమిత్రుల నుండి సహాయ మపేక్షించుటకు, వైద్య విద్యకూ అనుకూలము.

మధ్యాహ్న పాయం సమయము:- కొత్త ప్రయత్నములకు మాంగళ్యము కాదు.

క్రీడారంగ సంబంధ విషయములు, ఆర్థిక వ్యవహారములు, బహిరంగ సభలు, ప్రయాణములు రంగం మాను కొనుటయే మంచిది.

వ్యాపారస్తులు:- మాసెలు, మాసెగింజలు ధర హెచ్చును. పిండి, పత్తి జనపనార, పట్టాలు, పెట్రోలియం తైలధరములు నుండును, బంగారము ధర తగ్గును.

ఆంధ్రభూమి

శనివారం 20, మార్చి '65

సరిహద్దుకాల్పుల వెనుక శత్రువ్యూహాలు

పశ్చిమ బెంగాల్‌లోని కూచ్-బీహార్-జిల్లా వద్ద సరిహద్దులో పాకిస్తాన్ సైనికులు కొద్ది రోజులుగా నిరంతరం కాల్పులు జరుపుతున్నారు. తీవ్రస్థాయిలో జరుపుతున్నారు తేలిక శతఘ్నులు ఉపయోగిస్తున్నారని వినికిడి. మన సరిహద్దులో ఎవరూ కురవించలేదనీ, గాయాలు ఎవరికీ తగలలేదనీ పశ్చిమ బంగాల్ ప్రభుత్వం తెలియజేస్తున్నది. పౌరజనానికి కొందరికి గాయాలు తగిలాయని కొన్ని వార్తా పత్రికలు ప్రకటించాయి. వరియైన వివరాలు తెలియరావడం లేదు.

సరిహద్దులలో పాకిస్తానీ సైనికుల కాల్పులు -అతిక్రమణలు పశువులు పంటలు వగైరా దోపిడీలు మనకు కొత్త కావు. అనునిత్యం అనుభవించవలసిన యీతి బాధగా తయారైంది ఒక చోట నిర్విరామంగా కాల్పులు జరిపి వస్తుం కలిగించడం, ఆ తరవాత ఉభయ వర్గాలు త్వాలకూ చెందిన అధికారులు, సంప్రదింపులు జరిపి కాల్పుల విరమణకు అంగీకరించడం, కొద్దికాలం ఊరుకుని తిరిగి యథావిధంగా కాల్పులు ప్రారంభించడం- యీ తతంగం క్రమబద్ధంగా స్థిరపడింది.

ఐతే - యిప్పుడు కూచ్-బీహార్ సరిహద్దులో భారీ స్థాయి ఉద్రిక్తత లేవదీయడానికి పాకిస్తాన్ పాలకులు నిశ్చయించినట్లుంది. కేవలం కాల్పులతో ఆగడం లేదు. అక్కడ మన సైనికులే పాక్ భూభాగాన్ని దౌర్జన్యంగా దురాక్రమణ చేశారని బ్రహ్మాండమైన ప్రచారం చేస్తున్నారు. పత్రికలు, రాజకీయ నాయకులు, అధికారులు-అందరిదీ ఒకటే ఆలాపన.

కొత్త పథకమేదో పాక్ నియంత తలపెడుతున్నట్లు తోస్తుంది. ఒక చెంప కాల్పులు జరుపుతూ. యింకొక చెంప ఢాకాలో ఉన్మాద ప్రసంగాలు చేస్తున్నారు; విచిత్రంగా ప్రవర్తిస్తున్నారు ఢాకాలో మన డిప్యూటీ హైకమీషనర్ కార్యాలయం చుట్టూ పోలీసు కాపలా పెట్టారు. అక్కడకు వెళ్లే దారిలో కూడా పోలీసులను నిలబెట్టారు. ఎందుకు? భారత సైనికులు పాక్ భూభాగంపై దురాక్రమణ చేస్తున్నారు కాబట్టి ఢాకా ప్రజలు రెచ్చిపోయి మన దౌత్య కార్యాలయంపైన దాడిచేయకుండా నివారించడానికని పైకి చెప్పే సంజాయిషీ! అనగా పాక్ ప్రభుత్వమే పరోక్షంగా ప్రజలను రెచ్చగొట్టడానికి ప్రయత్నిస్తున్నది!

ఎందుకు రెచ్చగొడుతున్నారనేది అంచనా వేసుకుని కర్తవ్యాన్ని నిర్ణయించుకోవలసిన అవసరం మనది; తీసుకోగల్గిన జాగ్రత్తలన్నీ తీసుకుంటున్నామని పశ్చిమ బెంగాల్ ప్రభుత్వం ప్రకటనలు చేస్తున్నది. మామూలుగా చెప్పే మాటలే అవి. కేంద్ర ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందచేస్తున్నారట. అంతటితో చాలదు. పాక్ నియంత వ్యూహమేమిటనేది, కేంద్రం తెలుసుకుని ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి. సరిహద్దుకు కొద్ది మైళ్ల లోపల పాక్ సైన్యం భారీ సంఖ్యలో సమీకృత మవడమే కాక, అందులో విదేశీయులు కూడా ఉన్నారని ఒక ఢిల్లీ పత్రిక వార్త నిజమైతే, అది మరింత ఆందోళనకరమైన విషయం.

ఆ విదేశీయులెవరు? చైనీయులా? తోడుదొంగ లిద్దరూ కలిసి మనపై దురాక్రమణ జరపడానికి నిశ్చయించారా? అయూబ్ ఖాన్ నియంత యీ మధ్య చైనాకు తీర్థయాత్ర వెళ్లివచ్చిన ఫలితమా యిది? అయూబ్ తిరిగి వచ్చిన తర్వాత యీ కాల్పుల జోరు ఎక్కువైందనేది గమనార్హం. కూచ్-బీహార్ వద్ద, అస్సామ్‌లోని లాతీల్లా-దుమాబారీ వద్ద ఎడతెగని కాల్పులు జరిపి ఉద్రేకాన్ని రెచ్చగొట్టాలని చూస్తున్నారు. ఆ పాంతాలన్నీ ప్రమాదభరితమైనవి. అస్సామ్, త్రిపురా, నాగా ప్రాంతం, పాకిస్తాన్ సరిహద్దు- అన్నీ ఒకదానినొకటి ఒరుసుకుని ఉంటాయి. ఆ ప్రాంతంలోనే చైనా పొంచి చూస్తున్నది.

శత్రువ్యూహం ఏమిటి? పాక్ సేనలను అడ్డం పెట్టుకుని చైనీయులు చొచ్చుకువస్తారా? కొద్ది కొద్దిగా ఆక్రమిస్తే, మనం ప్రతిచర్య ఎంతవరకూ తీసుకోగలమో పరీక్షిస్తారా? తద్వారా మన సంకల్పాన్ని, సైనికబలాన్ని, మిలిటరీపరంగా అంచనా వేసుకుంటారా? అక్కడొక చిన్నరకం సంకుల సంఘర్షణ సృష్టిస్తే ఎవరు ఎవరిపై దురాక్రమణ చేశారనే విషయాన్ని అయోమయం చేసి, నేరం మనపై మోపుతారా? అంత వరకూ సాహసించకపోవచ్చు. ఐతే అలా జరగడం అసాధ్యమని కూడా చెప్పలేము. చైనా-పాకిస్తాన్ నియంతలు ఎటువంటి అఘాయిత్యానికైనా పెనుదీయరు. పైగా వాళ్లిప్పుడు "ఆప్తమిత్రులు". ఇండియాపట్ల శత్రుత్వం వాళ్లను మరింత సన్నిహితులను చేసింది.

ఎట్టి ఘాతుకాలకూ అపత్యాలకూ కుట్రలకూ వేమదీయని యిద్దరు శత్రువులతో వ్యవహరించవలసిన కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పర్యాలోచిటితో మనకు తెలియదు విపరాలు అవసరం లేదుగాని, వ్యూహానికి ప్రతివ్యూహం తోడ కేంద్రం సిద్ధంగా. అప్రమత్తంగా ఉండవలసి గట్టివిశ్వాసం పుట్టుకు ప్రజలకు కావాలి. అట్టి హామీని ప్రభుత్వం నుండి కోరే హక్కు ప్రజలకున్నది. మనచేత పరిస్థితి చాలా విచిత్రమైనది. కమ్యూనిస్టు చైనా; పాకిస్తాన్‌లతో మనకు దౌత్య సంబంధాలున్నాయి. బహిరంగంగా శత్రుత్వాన్ని ఎవరూ ప్రకటించలేదు. యథార్థంగా మటుకు మనపై శత్రుత్వం వహించి అనుక్షణమూ బాధ పెడుతున్నాయి.

వాళ్లు "రూల్సు" పాటించరు. ఎట్టి పరిస్థితిలో నూ మనవి "రూల్సు" విడనాడము. మన బాధ్యతల్ని మెచ్చుకుని చైనా, పాకిస్తాన్‌ల దుష్ప్రవర్తనను అగ్రరాజ్యాలు ఇహోటంగా ఖండిస్తాయా అంటే అదీ లేదు. అంతర్జాతీయ రాజకీయ రంగం అదొక పాముల పుట్ట, అంచేత మనలను రక్షించేది దృఢత గల్గిన రాజ్యతంత్రం. మిలిటరీ బలం-ఆ రెండేగాని శత్రు రాజ్యాలకు నీతిబోధ కాదు, ఆయుధశక్తి, రాజ్యతంత్రయుక్తి-అవే మనకు రక్షా కవచాలు. వాటిని ఆధారం చేసుకుని కేంద్రం కొత్త విధానాలను రూపొందించుకోవడం అత్యవసరం.

పొదుపు ఉద్యమంపై రచనల పోటీ

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, మార్చి 19

గత ఫిబ్రవరి మాసంలో 'జాతీయ పొదుపు పథకం'పై జరిగిన వ్యాసరచన పోటీలలో గెలుపొందినవారికి బహుమతులు అందజేసే సందర్భంలో కలెక్టరు శ్రీ యస్. ఎ. ఖాదరీ అధ్యక్షత న మొన్న మంగళవారం కలెక్టరు కార్యాలయి ఆవరణలో సభ ఏర్పాటయింది.

ఈ సందర్భంలో జాతీయ పొదుపు పథకం, ప్రాంతీయ డైరెక్టరు హైద్రాబాదు, శ్రీ శ్రీ వాత్సవ స్థానిక ప్రభుత్వశాఖాధ్యక్షులు కళాశాల ఆచార్యులు శ్రీ వెంకటసుబ్బారెడ్డి, స్థానిక ప్రముఖులు రావు వ్యాపారి శ్రీ పేరాల కొండయ్య ఉపన్యసించారు.

జిల్లాకలెక్టరు శ్రీ ఖాదరు బహుమతి ప్రదానం చేశారు.

జిల్లాకులలో కర్నూలు విలేకరుల పర్యటన

(ఆంధ్రభూమి విలేకరి)

కర్నూలు, మార్చి 19

కర్నూలుజిల్లా పత్రికా విలేకరులు ఈ నెల 12వ తేదీనుండి 15 వరకు నంద్యాల, ఆళ్ళగడ్డ, గిద్దలూరు, జేస్వారాపేట పంచాయతీ సమితులను సందర్శించారు. మహానంది, అహోబిలం శ్రీశైలం క్షేత్రాలుకూడా యీ యాత్రలో సందర్శించడం జరిగింది.

శ్రీశైలంలో విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు స్థలాన్ని అక్కడ జరిగే కార్యకలాపాలను వీరు పరిశీలించారు.

ఈ యాత్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసింది. జిల్లాపౌరసంబంధాల శాఖాధికారి శ్రీ యస్. దొరస్వామిరెడ్డి పత్రికలవారితో ప్రయాణం చేసి వారికి తగువసతులు కల్పించారు.

జిల్లా పశ్చిమభాగంలోఉండేఆలూరు, ఆదోని, ఎమ్మిగనూరు సమితులను సందర్శించేందుకు తిరిగి రేపు పత్రికలవారు బయలుదేరుతారు.

సికిందరాబాద్ జైలుకు బదిలీచేయాలని సాంబమూర్తి విజ్ఞప్తి

సికిందరాబాద్, మార్చి 19 ఎ.ఎస్.ఎస్ కుటుంబంలో సంభవించిన కష్టాలు కారణంగా ప్రస్తుతం పెరోల్‌పై ఉన్న అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఎస్. సాంబమూర్తి యీ నెల 20వ తేదీన జయలు దేరి రాజమండ్రి వెడతారు

శ్రీ సాంబమూర్తి పిల్లలలో ఇంకా ఒకరికి కామెర్లు తగ్గలేదని తెలుస్తోంది రక్షణ నిబంధనలక్రింద డిటెన్షన్‌లో పెట్టిన శ్రీ సాంబమూర్తిని రాజమండ్రి సెంట్రల్ జైలులో ఉంచారు. ఆయన పిల్లలలో ఇద్దరు మరణించగా ఆయనను రాష్ట్రప్రభుత్వం పెరోల్‌పై విడుదల చేసింది.

తనను సికిందరాబాద్ జైలుకు బదిలీ చేయవలసిందిగా శ్రీ సాంబమూర్తి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి పెట్టుకున్నారు.

దొంగసారా పట్టివేత

కర్నూలు, మార్చి 19

స్థానిక మద్యపాన నిషేధశాఖ పరిశీలకులు శ్రీ ఆర్. కృష్ణయ్య గత మంగళవారం రవి సిబ్బందితో రామళ్లకోట, సిమెంటు నగరి, చేతంపల్లి గ్రామాలలో దాడులు జరిపి 12 గ్యాలన్ల సారాను పారాను పశ్చరచుకున్నారని ఈ సందర్భంలో 5 మంది వ్యక్తులను అరెస్టు చేశారని గూడా తెలిసింది.

రాజకీయ పర్యావలోకనం

అరబ్ రిపబ్లిక్‌పై పశ్చిమజర్మన్ ప్రభుత్వం ఒత్తిడి

ఎన్. జిర్నోవ్

జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌ను ఏకాకిని చేసే మింగివేయాలని, అడెనోవర్ కాలంలో, పశ్చిమ జర్మన్ ప్రతికారవాదులు కలలుగంటూ వుండేవారు. అభ్యాతి పాలైన ఆవాదనను హాల్‌స్టీన్ సిద్ధాంతం అంటారు. ఇప్పుడా సిద్ధాంతం పూర్తిగా రూపుమాసిపోతోంది.

ఆ సిద్ధాంతం అసంబద్ధమైనదని ప్రత్యేకించి రుజువు చేయవలసిన అవసరం లేదు. సోవియట్ యూనియన్. ఇతర పోషలిస్టు దేశాలూ దానిని మొదట్లో నే నిరాకరించాయి తొలిజర్మన్ కార్మిక కర్షక రిపబ్లిక్ నెలకొల్పబడినప్పటినుంచీ అది పోషలిస్టుదేశాల కుటుంబంలో పరస్వతంత్రమైన సమానహోదాగల సభ్యురాలుగా చేర్చుకోబడింది. ఈ జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్, యూరప్ మధ్య భాగంలో ఒకశక్తివంతమైన రాజ్యంగా పెంపొందింది

ఈనాడు దాని పారిశ్రామిక ఉత్పత్తి యుద్ధానికి పూర్వం మొత్తం జర్మనీ అంతలోనూ ఎంతవుండేదో అంతవుంది అయినప్పటికి, పశ్చిమ జర్మన్ రాజకీయవేత్తలు ఒకరకంగా కాలి ప్రవాహానికి ఎదురీదుతున్నారు. ఇతర రాజ్యాలపై, ప్రధానంగా పసిఫిక్ ప్రాచ్యదేశాలపైన, ఆఫ్రికన్ దేశాలపైన వారు తిరుకువర్చిన ఒత్తిడి పూర్తిగా విఫలమైంది. ఆ దేశాలలోకి పశ్చిమజర్మన్ పెట్టుబడులను దిగుమతి చేయాలని వారు ప్రయత్నించారు.

వాల్టర్ ఉల్‌బిచ్, ఐక్య అరబ్ రిపబ్లిక్‌ను పక్షదర్శించకుండా చెడగొట్టడానికి ఆ ప్రభుత్వంపై పశ్చిమ జర్మనీ ఒత్తిడి తీసుకురావడం, ఈజిప్టు ప్రజలందరికీ ఆగ్రహం కలిగించింది. ఆరబ్బు ప్రపంచమంతా ఐక్య అరబ్ రిపబ్లిక్‌కు అండగా నిలబడింది పశ్చిమ జర్మన్ ప్రభుత్వం వ్యాపార పరళిలో వహాకరించడానికి బదులు పూర్వపు ఫాసిస్టు వాయకులలాగనే సామ్రాజ్య వాదాలయాలను కొనసాగిస్తున్నదని వారంయ అర్థం చేసుకున్నారు.

జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్ ప్రధాని వాల్టర్ ఉల్‌బిచ్ ది ఐక్య అరబ్ రిపబ్లిక్ ప్రభుత్వమూ ప్రజలూ హృదయపూర్వకంగా ఆహ్వానించారు జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్ ప్రత్యేక హక్కులు లేవేమి కోరడం లేదనీ, ఐక్య అరబ్ రిపబ్లిక్‌తో హృదయపూర్వకంగా సహకరించగోరుతోందనీ, దాని ఆర్థికాభివృద్ధికి విస్వార్థమైన సహాయం చేయదలచిందనీ, ఈ సందర్భాన నమస్కరం కలిగించింది

ఉభయదేశాల మధ్య కొత్తగా సంతకాలు జరిగిన ఒడంబడికలు దానినే తెలియజేస్తున్నాయి. ఆ ఒడంబడికల ప్రకారం ఐక్య అరబ్ రిపబ్లిక్ పారిశ్రామిక అభివృద్ధి కోసం జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్ 81 కోట్ల 68 లక్షల మార్కులు అప్పుగా ఇస్తుంది ఈ ధనంతో ఐక్య అరబ్ రిపబ్లిక్, తనకు కావలసిన పారిశ్రామిక పరికరాలను, జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌నుండి కొనుగోలు చేస్తుంది.

ఐక్య అరబ్ రిపబ్లిక్, జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌ల మధ్య విస్తృతమవుతున్న ఆర్థిక, సాంకేతిక, శాస్త్రీయ సహకారం. పశ్చిమ జర్మనీని ఒక్క ఐక్య అరబ్ రిపబ్లిక్ నుంచే గాకుండా, ప్రాచ్య అరబ్ దేశాలలో చాలా వాటి నుంచి వేరు చేస్తోంది ఆఫ్రికన్ రాజ్యాలపై హాల్‌స్టీన్ సిద్ధాంతాన్ని రుద్దడానికిచేసే ప్రయత్నంకూడా విపలమైంది పశ్చిమజర్మనీ ఇస్తానన్న "సహాయాన్ని" కాంబోడియా ఐక్య రిపబ్లిక్ నిరాకరించింది. పశ్చిమ జర్మన్ ప్రభుత్వపు చర్యలను విమర్శిస్తూ డార్ ఎస్ సలామ్ నుండి వెలువడే "వేదనలిస్టు" అనేపత్రిక ఇలా రాసింది. "ఎంతో కష్టపడి కొనసాగించిన పోరాట ఫలితంగా మేము స్వాతంత్ర్యాన్ని సంపాదించాము. మా విదేశాంగ విభాగాన్ని మేమేనిర్ణయించుకునే హక్కును మేము పోగొట్టుకోదలుచుకోలేదు.

పశ్చిమ జర్మన్ సహాయాన్ని నిలాకరిస్తూ కాంబోడియా చేసిన దృఢ నిశ్చయాన్ని అంగోలా, మొజాంబిక్, దక్షిణ రోడీషియా, ఫ్రెంచి సొమాలీలాండ్, పోర్చుగీసుగినీ, నైరుతి ఆఫ్రికా దేశాలు పూర్తిగా బలపర్చాయి. ఆ దేశాలు స్వాతంత్ర్యం కోసం పోరాటం సాగిస్తున్నాయి. ఆఫ్రికన్ ఐక్యతా సంఘం నుంచి సమావేశపు కార్యాలయంలో జరిగిన సమావేశానికి పై దేశాలు తమ ప్రతినిధులను కూడా పంపాయి

జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌ను అలక్ష్యం చేసే ఒక్క మార్గం విధానం రుపయోగమైనదని తెల్పే మరొక ఉదాహరణ కూడా వుంది అదే లిప్‌జిగ్‌లో జరిగిన అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన ఆ ప్రదర్శనలో ప్రాచ్యమాల మధ్య వాణిజ్యానికి గట్టి వంతెన నిర్మింపబడింది పశ్చిమ జర్మనీతోసహా దాదాపు 100 దేశాలకు చెందినవాణిజ్య సంస్థల ప్రతినిధులు. జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌తో వాణిజ్య ఒడంబడికలు చేసుకోవానికి ఆ ప్రదర్శనలో సంప్రదింపులు జరుపుతున్నారు 1948లోలిప్‌జిగ్‌లోజరిగిన ప్రదర్శనలో ఒక్క సోవియట్ యూనియన్ మాత్రమే పాల్గొంది జర్మన్ డెమాక్రాటిక్ రిపబ్లిక్‌తో వాణిజ్య నిరాకరణ చేయాలనే ప్రయత్నాలన్నీ నీటి బుడగలలాగ పగిలిపోయాయి. అన్ని దేశాలూ ఇప్పుడు, జర్మన్ ప్రజాస్వామ్య రిపబ్లిక్‌ను, వమ్మదగిన భాగస్వామిగా పరిగణిస్తున్నాయి. ఆ దేశంతో విస్తృతమైన వాణిజ్య సంబంధాలను అభివృద్ధి చేసుకోవానికి సంసిద్ధంగా వున్నాయి

విదేశీయంతులైన వ్యాపారస్థులెవరూ పశ్చిమ జర్మన్ పరిపాలకులను అనుసరించడంలేదు. పశ్చిమ జర్మన్ రక్షణ మంత్రి వాన్‌హాసెల్ మార్చి 1వ తేదీన బ్రెమెన్ నగరంలో మాట్లాడుతూ, పోషలిస్టు దేశాల విషయంలో సాటోంపంథి రాజ్యాలు తీర్మానించిన వివరించే విధానాన్ని అమలుజరపాలని డిమాండ్ చేశాడు. జర్మన్ ప్రజాస్వామ్యరిపబ్లిక్‌పూర్తిగా పశ్చిమ జర్మనీలో కలిపివేయబడేవరకూ ఉద్రిక్తతను పదలించడానికి తాము అంగీకరించేదమనిఆయనచెప్పాడు.

ఆ ప్రవచనాన్నిచూస్తే. పశ్చిమజర్మన్ రాజకీయ వేత్తలకు సంభవించిన అపజయంకూడ వారికి గుణపాఠం నేర్పలేదని అనుకోవలసివస్తోంది. అయినప్పటికీ తర్కశాస్త్రం మనకు తెలిపేదేమిటంటే మనం ఎంత ఎక్కువ మూర్ఖత్వాన్ని ప్రదర్శిస్తామో మనకు అపజయాలు అంత ఎక్కువగానూ సంభవిస్తాయి. వోల్ ఫ్రిడ్ సిద్ధాంతం అంతరించిపోయింది దాన్ని పునరుద్ధరించడం ఎవరి తరమూ కాదు.

చర్చలద్వారా వియత్నామ్ సమస్య పరిష్కారానికి విజ్ఞప్తి

అలీనరాజ్యాల సమావేశంలో ముసాయిదాపై అంగీకారం

బెల్‌గ్రేడ్, మార్చి 19 (రాయిటర్) వియత్నామ్ సమస్యపై చర్చలు ప్రారంభించాలని విజ్ఞప్తిచేస్తూ 15 దేశాల ప్రతినిధులు ఒక తీర్మానం ముసాయిదాను ఆమోదించారని యుగోస్లావియా వార్తాసంస్థ టాన్యుగ్ నిన్న ప్రకటించింది.

ముందుగా ఎట్టిషరతులుతేలి సంప్రదింపులద్వారా వియత్నామ్ సమస్యను పరిష్కరించాలని ఈ ముసాయిదాలో విజ్ఞప్తి చేశారు.

వియత్నామ్ సమస్యతో సంబంధం కలిగిఉన్న అన్ని దేశాలకు, 1954వ సంవత్సరం జెనీవా మహాసభలో పాల్గొన్న సత్యదేశాలకు ఈ విజ్ఞప్తిని పంపుతారని వార్తాసంస్థ పేర్కొనింది.

బెల్‌గ్రేడ్‌లో సమావేశమైన దౌత్య ప్రతినిధులు గత వారాంతంలో ఈ ముసాయిదాను అంగీకరించినట్టు దౌత్య వర్గాలవారు తెలియచేశారు. దౌత్యప్రతినిధుల సమావేశంలో ఈ కింది దేశాలు పాల్గొన్నాయి: ఇండియా, ఆఫ్గనిస్తాన్, అల్జీరియా, సిరియా, కూబా, సైప్రస్, ఎథియోపియా, ఘనా, మాలి, గినీ, ఇరాక్, నిరియా, టునీషియా, ఐక్య అరబ్ రిపబ్లిక్, యుగోస్లావియా.

అనంతపురం కాలేజి వార్షికోత్సవం

(ఆంధ్రభూమి విలేకరి)

అనంతపురం, మార్చి 19

అనంతపురం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల వార్షికోత్సవం రేపు ఈ నెల 17వ తేదీన జరిగింది. కళాశాల మాజీ ప్రిన్సిపాల్ శ్రీ పి. నారాయణగౌడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ వి హనిబల్లా అధ్యక్షత వహించారు.

శ్రీ గౌడ్ ప్రసంగిస్తూ జీవితంలో క్రమశిక్షణ అవసరమని సలహా ఇచ్చారు. విద్యార్థులకు ఉద్బోధించారు.

అంతకుముందు ఇంగ్లీషు శాఖ ప్రధానాధ్యాపకులు ముఖ్య అతిథిని పరిచయం చేశారు. వివిధ సంఘాల కార్యదర్శులు వివేదికలు చదివారు.

డాక్టర్ మహాకవి బహుమతులు పంచిపెట్టారు కుమారి రాధా బృందం గానసభే జరిగింది. శ్రీ పైపుల్లా వందన సమర్పణ చేశారు.

భర్తను హత్యచేసినదనే నేరంపై అరెస్టయిన స్త్రీకి శిశు జననం

(ఆంధ్రభూమి విలేకరి)

తిక్కనూర్, మార్చి 19

కల్లులో ఎండిన కలిపి భర్తకు త్రాగించి ఆయనను హత్యచేసినదన్న నేరంపై అరెస్టుచేయబడిన సత్యమ్మ అనే స్త్రీకి పురుడువచ్చి ఆడశిశువు కలిగినది. అరెస్టయిన సమయానికి ఆమె నిండు నెలల గర్భవతి అని తెలుస్తున్నది.

పీలేపేట సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ షేక్ మహమ్మద్ గత ఫిబ్రవరి 28న ఆమెను అరెస్టుచేశారు. ఎండిన సిసాను, పల్లు సీసాను, ఇతర వస్తువులను రసాయనిక పరీక్షకు పంపారు. ఆమెను యెల్లారెడ్డి కోర్టులో హాజరుపరచగా వేళాన్ని అంగీకరిస్తూ వాజ్యాలం ఇచ్చినదని. ఈ నెల 11 నుండి ఆమెను నిజామాబాద్ జైలుకు పంపివేశారని తెలుస్తున్నది. అరెస్టు అయినప్పుడు నిండు చూలి శిశువుకూడా తల్లితోపాటు ఉన్నది.

కరీంనగర్ పశుసంపేమ శాఖ ఉద్యోగుల సంఘం ఎన్నికలు

(ఆంధ్రభూమి విలేకరి)

కరీంనగర్, మార్చి 19

కరీంనగర్ జిల్లా పశుసంపేమ శాఖ సిబ్బంది సమావేశం ఆంధ్రప్రదేశ్ పశుసంపేమశాఖ ఉద్యోగులసంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఎం. ఎ. రషీద్ అధ్యక్షతన యీనెల 16వ తేదీన జరిగినది. రాష్ట్ర శాఖను ఏర్పాటుచేయాలని పక్షగ్రీవంగా నిర్ణయించి, యీదిగువ సుదిహరించిన వారిని కార్యనిర్వాహకవర్గానికి ఎన్నుకున్నారు: శ్రీ శాస్త్రిరెడ్డి అధ్యక్షులు, శ్రీ ఎస్. పాండ్ రాములు-ఉపాధ్యక్షులు హాఫీజ్ అహమ్మద్ ఖాన్-కార్యదర్శి, శ్రీ ఎం. ఎ. వార్షిక-సహాయ కార్యదర్శి, శ్రీ ఎం. ప్రతాప్ రెడ్డి-కోశాధికారి.

హృషీకేశంలో ఆంధ్రాశ్రమం

విశాఖాలపై స్వామి సచ్చిదానంద విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 19

హృషీకేశంలోని ఆంధ్రాశ్రమ స్థాపకులు స్వామి సచ్చిదానంద సరస్వతీ ఇలా విజ్ఞప్తి చేస్తున్నారు:

యాత్రికుల సౌకర్యార్థం 12 లక్షల ఖర్చుతో ఆంధ్రాశ్రమం స్థాపింపబడింది. ఇందుకు ఆంధ్రలోని భక్తులవిశాఖాలు మిక్కిలి తోడ్పడ్డాయి.

ఈ ఆశ్రమం ఆవరణలోనే శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీ లక్ష్మీనారాయణుల ఆలయం, అనంతపద్మనాభస్వామిఆలయం,చంద్రమౌళీశ్వరాలయం, నవగ్రహ మండపం, గోపురం కూడా నిర్మించాలని సంకల్పించాము. ఇందుకు 18వేల రూపాయల ఖరీదైన విగ్రహాలు తెప్పించాము. 75వేల రూపాయలతో ఫునాదిపనులు పూర్తిఅయినవి. ఆలయ నిర్మాణానికి కొండల రూపాయలుఖర్చు కాగలవు.

ఇందుకు శ్రీ కాట్రగడ్డ శ్రీనివాసరావు (నవయుగ) 3500, శ్రీమతి గోకరాజు నిత్యవతమ్మ (ఆకివీడు) 3500, శ్రీ పులవర్తి సుబ్బారావు (ఆకివీడు) 3500, శ్రీ పులవర్తి సుబ్బారావు (ఆకివీడు) 4,100, శ్రీమండుం చిదంబరేశ్వరయ్య (వేళంగి) 3205 శ్రీమతి కర్రిబుచ్చి సీతాయమ్మ (పసలపూడి) 6,000, శ్రీ పలుకూరి జగన్నాథం, (విజయనగరం) 3500, శ్రీ నిజపు సోమేశ్వరరావు (చోడవరం) 1750, శ్రీ యం. మల్లయ్య కోహినూర్ బీడీ ఫ్యాక్టరీ వరంగల్ 3500 విశాఖమిచ్చారు. విశాఖాలపై ప్రభుత్వం ఆప్‌కంటాక్ట్ మినహాయింపు సౌకర్యం మంజూరు చేసింది.

లోగడ ట్రస్టీగా ఉన్న శ్రీ కొండి రామ్మూర్తి స్థానేఅడ్వొకేట్ జనరల్ గా శ్రీ బుర్రా సుబ్రహ్మణ్యం ట్రస్టీగా నియమితులైనారు.

విశాఖాలు స్వామి సచ్చిదానంద సరస్వతి ఆంధ్రాశ్రమం హృషీకేశం దేహాలూ పనిలో చిరునామాపై పంపవలసి ఎరిగా ప్రార్థిస్తే.

భావనాశక్తి గల రచయితలకు ప్రోత్సాహం అవసరం

సిద్దిపేట సాహితీ వికాసమండలిలో మంత్రి శ్రీ పి. వి. అభిభాషణ

సిద్దిపేట, మార్చి 19

శ్రీ పి. వి. నరసింహారావు మండలి వృత్తియ వార్షికోత్సవ సందర్భమున మండలిచే ప్రచురింపబడిన "చతురంగం" అనుభాషాణికా సంకలనమును ఆవిష్కరిస్తూ, "జాతి ఉత్తేజానికి రచయితలు ప్రభావపాత్ర వహిస్తారనీ. అలాంటి రచయితలను, భావనాశక్తిగల వారిని ప్రజలు గౌరవించడం అత్యావశ్యకమని భావించారు.

సాహితి వికాసమండలి అధ్యక్షులు శ్రీ వేముగంటి నరసింహాచార్యులు స్వాగతమిస్తూ. శ్రీ మంత్రి రాజకీయరంగమునేగాక సాహిత్య రంగములో కూడా నిష్ణాతులేనని బహుభాషా కోవిదులనీ ప్రశంసించారు. స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ నందిపాడక్రష్ణమూర్తి గారు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ఉమాపతి పద్మనాభశర్మ ప్రార్థనతో సభ ప్రారంభమైనది మండలి కార్యదర్శి శ్రీ హరిపురం వెంకట రామయ్య నివేదికను చదివారు. మండలి ఉపాధ్యక్షులు శ్రీ డి. నరసింహాచార్యులు వందేశాలను చదివి వినిపించారు.

తమ ప్రసంగంలో మంత్రి వారిరాష్ట్ర ప్రభావాలకు లోనైన తెలంగాణంలో సాహిత్య చైతన్యముకలిగిస్తూ, వేముగంటివంటికవులు భాషా సేవచేయడం ముదావహమన్నారు. వికాస మండలివంటి సంస్థలు తెలుగు దేశములో విరివిగావచ్చి అభివృద్ధిచెందడం, వరస్వరం, గుర్తించు కుంటూ పురోగమించడం ఎంతో అవసరము సాహితి వికాస మండలి పుస్తక ప్రచురణమును తొలిదశలోనేచేపట్టి, భాషా సేవా దృష్టాన్ని ప్రయత్నపూర్వకంగ పనిచేస్తున్నందుకు చేసెంతో ఆనందపడుతున్నాను. రెండు మూడురోజులు కార్యక్రమములుజరిపి వాటిచారిని వాటిని వదులుటవల్లగాక చర్చాగోష్ఠులద్వారా, రచయితల ద్వారా సాహిత్య వేత్తల ద్వారా సాహిత్యాభివృద్ధి జరుగవలసియున్నది ఉపాధ్యాయులు, స్థానిక రచయితలు కృషిచేయవలసిన సాహిత్య రంగమున పెద్ద పెట్టున అభివృద్ధిరాగలదు.

తెలంగాణమున చాల చక్కగా కవిత్వముభావాని ఉత్తేజపరచిన వారున్నారు. ఐనా వారి రచనలు వెలుగుజూచు భాగ్యములు లుగలేదు. ఇదిలోపమనియము సంస్థలు ఆర్థికంగా చితికియుండి. సాహసించి పుస్తక ప్రచురణంచేసినవి, అమ్ముడం కష్టం, సాహితీవేత్తల రచనలు పేరిరించడం అంతకన్నాకష్టం ఇట్టి పరిస్థితిలో సంస్థ మనడిపేశారు కర్తలు పుస్తకములను వెత్తిరవేసికొని యిల్లిల్లు తిరగడం మరీ కష్టంగా ఉటుంది. దీనికి స్థానిక ప్రజలు సహాయపడడం ఎంతో అవసరం. ప్రభుత్వ మొక్కటే ఈ పనిచేయజాలదు. ఎన్నో పుస్తకాలను వెలుగులోనికి తీసుకరావడం ఇలాంటి మండలులపై ఉంది. మైసూరు రాష్ట్రంలో ప్రభుత్వమే గ్రంథములనుకొని గ్రంథాలయములకు పంపుపద్ధతికలదు. అటిదమవరాష్ట్రంలో కూడా ప్రవేశపెట్టే యోచన ఒకటి వుంది. రచనచే వృత్తిగా పెట్టుకొని జీవించడం కష్టమైంది. ఇట్టి వారు చాలతక్కువ అంటే నిరక్షరాస్యత, పుస్తకములపై అభిరుచి లేకపోవడం వంటి వెన్నియో కారణాలున్నాయి వీటన్నిటిని చక్కదిద్దవచ్చు. ఐక్య

సాధ్యపడని వ్యాధులచే రక్తహీనులైన స్త్రీ పురుషులకు శుభవార్త

ఈ దినమే తమ నశించిన శరీరము తిరిగి తమ పూర్వస్థిత శరీరమును పొందవలెనన్న విశ్వమునకు కెక్కినన్ 24 సంవత్సరముల అనుభవము కల్గిన డాక్టరు వారి గారితో కలిసి పంత్సపి క్యోతి కొత్త ఆరోగ్యం పొందండి వ్యాధి పీకారణము వల్ల వచ్చినా పరే నపుంసకత్వానికి హస్తగతత్వానికి ప్రత్యేక మారుతాతము నమ్మకముతో చికిత్స పొందండి. వీర్యస్కలనము అవుతుంటే పొందండి నరముల బలహీనత (నర్వస్) ఒక్క కారముతో నివారణ. ఇంకా స్త్రీలకు బహిష్టు సంబంధమైన అనేక బాధలు జబ్బులు జాగ్రత్తగా శ్రద్ధతో పరిశీలించగలరు. అత్యుత్తమమైన వైద్యసలహా నివ్వగలరు. బితిలీతో కూడా చికిత్స జరుపబడును. చికిత్స రహస్యముగా మంచబడును.

వేళలు: ఉ॥ గం. 8 నుండి 1 వరకు, సా॥ 4నుండి 8వరకు

రానాక్లినిక్

వై.యం.సి.ఎ. బస్ స్టాండుఎదుట వారాయణగూడ. హైద్రాబాద్

చల్లని చల్లనిగాలికొరకు

రాలీఫాన్



ప్రతి రాలీఫాన్‌కు 2 సంవత్సరముల గ్యారంటీ ఇవ్వబడుతుంది. ఎందుచేతనంటే. ఇది కార్యక్షమత దృష్టిలో ఒక అత్యంత విశ్వాసనీయమైన ఫేబుల్ ఫాన్. రాలీఫాన్ అనేక ప్రయోగములు మరియు పరీక్షల ఆధారముగా తయారుచేయబడుతోంది.

అధునిక కొత్త టూత్ పేస్ట్ కొనండి

హెక్సాక్లోరోఫిన్ చేర్చినది

అరియంట్ ఫార్మ ప్రైవేటు లిమిటెడ్, మద్రాసు 43

నేటి విద్యార్థులలో పఠనాసక్తి శూన్యం

పోటీపరీక్షలలో సరిగా వ్రాయలేకపోవడానికి కారణమని సర్వీస్ కమిషన్ నివేదికలో ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ మార్చి 19

నేటి కాలపు విద్యార్థులలో గ్రంథ పఠనాసక్తి లేకపోవడమే పరీక్షలలో వారు సరిగా సమాధానాలు వ్రాయకపోవడానికి కారణమనీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహించే ప్రీ-యూనివర్సిటీ స్థాయి పోటీ పరీక్షల ఎగ్జామినర్లు తమ నివేదికలో ప్రకటించారు.

నేడు అసెంబ్లీకి సమర్పించిన సర్వీస్ కమిషన్ 1963వ సంవత్సరం నివేదికలో ఎగ్జామినర్ల నివేదికలోని కొన్ని భాగాలను పొందుపరచారు

నైసర్గిక దురాక్రమణ, అధికారభాష పంచాయతీ రాజ్యం, పంచవర్ష ప్రణాళికలు వంటి వర్తమాన విషయాలపై కూడా అభ్యర్థులకు తగిన పరిజ్ఞానం లేదని ఎగ్జామినర్లు తమ నివేదికలో విపరించారు. ఎస్. ఎస్. ఎల్ సి మెట్రిక్ లేషన్ స్థాయిలో ఉపాధ్యాయులు నోట్స్ డిక్టేట్ చేయడమున్న పద్ధతి ఈ దుష్ఫలితాలకు దారితీస్తున్నదని ఎగ్జామినర్లు పేర్కొన్నారు. విద్యార్థులు విషయాలను అర్థంచేసుకోకుండానే బట్టిపట్టేయడం నేర్చుకుంటున్నారని అన్నారు.

ఎగ్జామినర్లు తమ నివేదికలో ఇంకా ఇలా చెప్పారు:

నేటి యువకులకు భూగోళశాస్త్రం బొత్తిగా తెలియదని చెప్పవలసిఉంది వార్తా పత్రికలలో తరచుగా పేర్కొంటున్న పట్టణాలు ఎక్కడఉన్నదికూడా చెప్పలేరు

విద్యార్థుల లోకజ్ఞానం గురించి మరింత ముందు తరగతుల నుండి అధమం హైస్కూలు దశలో పరీక్షలు ప్రారంభించడం అవసరం వార్తాపత్రికల ప్రకటించే వర్తమాన విషయాలపై పరీక్షలు జరపాలి

ఇక, ఇంగ్లీషులో పట్టుమని రెండు వాక్యాలను తప్పులు లేకుండా వ్రాయలేరు. వ్యాకరణం బొత్తిగా తెలియదు స్వతంత్రంగా ఆలోచించి వ్రాయడమన్న దేలేదు. మాతృభాషలో విద్యాలోధన జరగడమే ఈ పరిస్థితికి కారణం ఇంగ్లీషు అధికార భాషగా ఉంటూ, పరీక్షలు ఇంగ్లీషులో జరిగినంతకాలం మాతృభాషలో విద్యాభ్యాసం చేసిన విద్యార్థులు పోటీ పరీక్షలలో సరిగా వ్రాయలేకపోవడం తప్పదని ఎగ్జామినర్లు తమ నివేదికలో చెప్పారు.

వియత్నాంపై వార్తలకు ఆటంకం కల్పిస్తున్నదని అమెరికా ప్రభుత్వంపై పత్రికల ఆరోపణ

వాషింగ్టన్ మార్చి 19
(యు ఎస్ ఐ డి పి ఎ)

వియత్నాం పరిస్థితిపై వార్తలను పరిమితం చేసేవిధానాన్ని అమెరికా ప్రభుత్వం అవలంభిస్తున్నదని అమెరికా పత్రికా కర్తలకుపలువురు ప్రేషణ తెలిపారు

ఈ ఆరోపణ తప్పని అమెరికా విదేశాంగ శాఖ నిన్న ఒక ప్రకటనచేసినది

వియత్నాం సంఘటనలకు సంబంధించిన వార్తలపై సెన్సారింగ్ విధించిన దనడం నిజంకాదని విదేశాంగ శాఖ ప్రతినిధి రాబర్ట్ మక్లోస్కీ అన్నారు

మనదేశంలో ఆహారం అలవాట్లు సర్వే

న్యూఢిల్లీ, మార్చి 19 (పి టి ఐ.)

భారతీయులు సగటున తమ ఆహారంలో 60 మొదలు 69 శాతం వరకు ఆహారం కొరకు పెట్టే ఖర్చులో ఎక్కువ భాగం ఆహార ధాన్యాలు కొంటారు.

సాధారణంగా ప్రజల ఆహారంలో పాలు, పాల ఉత్పత్తులు, కూరగాయలు వంట నూనెలు, పళ్ళు మాంసాహారం మొదలైన పదార్థాలు చాలా తక్కువ శాతం ఉంటాయి కొన్ని ప్రాంతాలలో అవలు ఉపయోగించరుకూడా.

దేశంలోని వివిధ ప్రాంతాలలో ఆహార విధానాలపై అనేక సర్వేక్షణలు జరిపిన సర్వే కార్యక్రమాలాపాల ఆధారంగా వైద్య వ్యవహారాల జాతీయ మండలి రూపొందించిన నివేదికలో పై విషయాలను వెల్లడించారు

పట్టణవాసులు సగటునచేసే మొత్తం ఖర్చులో ఆహార ధాన్యాలకు 25 శాతం వినియోగిస్తారు, పాలు, పాల ఉత్పత్తుల కొరకు 9 శాతం, ఇతర ఆహారపదార్థాల కొరకు 26 శాతం ఖర్చుచేస్తారు ఇక, గ్రామీణప్రాంతాల ప్రజలు ఆహార ధాన్యాల కొరకు 41 శాతం, పాలు, పాల ఉత్పత్తులకు 8 శాతం, ఇతర ఆహార పదార్థాలకు 19శాతం ఖర్చుపెడతారు

ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి గత 14వ తేదీన గోరఖ్‌పూర్ సెంట్రల్ గవర్నమెంట్ లేబర్ డిపోను సందర్శించిన దృశ్యం

లయన్స్‌క్లబ్ సమావేశం

హైదరాబాద్ మార్చి 19

హైదరాబాద్ (నార్త్) లయన్స్ క్లబ్ సమావేశం యీ నెల 17వ తేదీన ఇ పి బి మనియన్ అధ్యక్షతన ఆల్విన్ ఆఫీసర్స్ క్లబ్‌లో జరిగింది

కె ఆర్ డేవిడ్ పత్రాకం ఆవిష్కరించిన అనంతరం సమావేశానికి హాజరైన సభ్యులకు, ముఖ్య అతిథులను పరిచయం చేశారు.

కార్యదర్శి కె ఆర్. మెహతా నివేదిక సమర్పించారు. 1964-66 సంవత్సరంలో కూడా ప్రస్తుత కార్యనిర్వాహకవర్గ సభ్యులు కోనసాగాలనే బోర్డు నిర్ణయాన్ని సభ్యులు ఏకగ్రీవంగా అమోదించారు

ఈ క్రింది చార్టర్ సభ్యులను పరిచయంచేశారు -పి గోవిందకృష్ణయ్య వి నారాయణరావు, జి. కె కృష్ణ ఐ సి థామస్, డాక్టర్ ఎ నాగరాజు

ఈ దిగువ నుదహరించిన సభ్యులను లయన్స్ క్లబ్ అధ్యక్షులు అయా సంఘాల చైర్మన్ లుగా నియమించారు వి కృష్ణమూర్తి ఆర్థిక సంఘం, ఎస్ వి పణికే-హాజరు సంఘం, వి. నారాయణరావు-సభ్యత్వ సంఘం కె వి నటరాజన్-కార్యక్రమ సంఘం; పి గోవింద కృష్ణయ్య-లయన్స్ సమాచారం శ్రీ ఎం వి. సుబ్బారావు-నిధుల సేకరణ, డాక్టర్ ఎ. నాగరాజ-ఆరోగ్యం, సంక్షేమం, డాక్టర్ జేపిక్ సైట్ కన్వర్ సేషన్, కె ఎస్. రామచంద్రన్-సంపాదకమండలి, పావనీర్, ఎస్ వి. పావకూర్-సాహిత్యం, మాధవ రెడ్డి-నిబంధనలు వియమావళి, చక్రవర్తి కన్వెన్షన్, డి సేగల్-పొరసంబంధాలు ఒ శాల గంగాధర్-ఆహ్వాన సంఘం ఉమారావుసింగ్-ఫెలోషిప్ సంఘం

ఎన్.సి.సి. సేవా శిబిరాలు పునః ప్రారంభం

మేజర్ జనరల్ విరేందర్ సింగ్ ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్ మార్చి 19

12 సంవత్సరాల క్రితం నిలుపుదలయిన ఎన్. సి సి కేడెట్ల కాయకష్టం సాంఘిక సేవా శిబిరాలను ఎన్. సి సి నిర్బంధ కార్యక్రమం దృష్ట్యా ఈవేసవి పునరుద్ధరించడం జరుగుతుందని కాడెట్ దళాల డైరెక్టర్ జనరల్ మేజర్ జనరల్ విరేందర్ సింగ్ నేడిక్కడ వెల్లడించారు దక్షిణ భారతంలోని ఎన్ సి సి కేడెట్ యూనిట్లను వార్షిక తనిఖీ చేయడానికి నగరానికి వచ్చిన మేజర్ జనరల్ విరేందర్ సింగ్ నేడిక్కడ విలేకరులతో మాట్లాడుతూ ఈ శిబిరాలు పునరుద్ధరణ అవలంబించినా అందరూ సమానులే అన్నభావం యువకులలో కలిగించడానికి తోడ్పడగలవన్నారు విద్యార్థులలో వ్యాపించిన నిరుద్యోగాన్ని తొలగించడానికి దేశంలో వీటిని ఏర్పాటుచేయవలసిన అవసరమెంతైనా వున్నదన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసారాయన.

వర్తమాన సంవత్సరంలో జూనియర్ డివిజన్‌ను విస్తృత పరిచే కార్యక్రమం భారీఎత్తునప్రారంభంకాగలదు. ఎన్ సి సి కార్యక్రమం మరో సంవత్సరం పాటు వుండగలదని జూనియర్ ఎన్. సి. సి. డివిజన్ విస్తరణ కార్యక్రమం అమలు నిలుపుదలై వుండగలదని జనరల్ విరేందర్ సింగ్ ప్రకటించారు

ఎన్ సి సి నిర్బంధ పథకం పరిపూర్తి తృప్తి నిచ్చే సాలతో మూడవ సంవత్సరంలోకి అడుగిడుతున్నట్టు మేజర్ జనరల్ తెలియ చేసారు. సంస్థ ప్రాథమిక ఇబ్బందులను అధిగమించి పురోభివృద్ధి సాధించే మార్గాన వున్నదన్నారు దేశ దేశంలోని 2,600 కాలేజీలు, 3,700 పాఠశాలాలలోను ఎన్ సి సి యూనిట్లు పని చేస్తున్నట్టుమన్నా మరో 14 వేల స్కూళ్ళలో ఎ. సి. సి యూనిట్లు ఏర్పాటై నట్టున్నా సంస్థకువున్న మొత్తం సంఖ్యాబలం 28 లక్షల 50 వేలని వీటిలో 10 శాతం గరల్ కేడెట్లు ప్రాతినిధ్యంవహిస్తున్నారనిఆయనవివరించారు

ఎన్.సి.సి శిబిరాలలోని అటెండెన్స్ సంతృప్తికరంగా వున్నదని ఆయన పేర్కొంటూ నిరుడు దేశవ్యాప్తంగా నిర్వహించిన మమూరు 700 శిబిరాలకు సుమారు ఐదు లక్షలమంది కేడెట్లు హాజరైనారన్నారు ఈ వేసవికాలంలో సుమారు 50 ఆలిండియా క్యాంపులు ఏర్పాటు కాగలవని వీటివల్ల వివిధ రాష్ట్రాల కేడెట్లు సమావేశమై ఒకరిఅభిప్రాయాలొకరు తెలియచేసుకోవడానికి వీలేర్పడగలదన్న అభిప్రాయాన్ని జనరల్ విరేందర్ సింగ్ వెల్లడించారు

కాడెట్లకు ఉన్నత స్థాయిలో తర్ఫీదు ఇవ్వడానికై నిర్దేశించిన శిక్షణ కార్యక్రమం అమలు పరచడానికి కాము సంకల్పించినట్టు జనరల్ విరేందర్ సింగ్ తెలిపారు. ఎన్. సి సి. కార్యక్రమం పట్ల తగినంత శ్రద్ధ తీసుకొని సహాయ సహకారాలను అంద చేస్తున్నందుకు అయన రాష్ట్ర ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఇక ముందు కూడా సంస్థకు రాష్ట్ర ప్రభుత్వ అండ దండలు వుండగల వన్న ఆశాభావాన్ని వెల్లడించారు.

మేజర్ జనరల్ విరేందర్ సింగ్ జరిపిన పత్రికాప్రతినిధుల సమావేశానికి ఆంధ్రా సర్కిల్ ఎన్. సి. సి డైరెక్టర్ ఎయిర్ కమొడోర్ కె. చాంద్, అసిస్టెంట్ డైరెక్టర్ మేజర్ కరీం హాజరై వివరాలు వెల్లడించారు

మోపర్తులో చంద్రమౌళి చిత్రపటావిష్కరణ

(ఆంధ్రభూమి విలేకరి)
గుంటూరు, మార్చి 19

తెనాలి తాలూకా మోపర్తులోని జిల్లా పరిషత్ హైస్కూలు వార్షికోత్సవసభ పరిషత్ అధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.

శ్రీ కొడాలి లక్ష్మీనారాయణచౌదరి స్వాగత వచనాలు పలికారు. ప్రధానోపాధ్యాయులు శ్రీ శ్రీధరరావు వార్షిక నివేదిక చదువుతూ, పాఠశాలలో బాలబాలికల సంఖ్య 166 మంది అనీ, దీన్ని అభివృద్ధిచేయటానికి జిల్లా పరిషత్ వారు గ్రామీణులు సహకరించాలనీ అభ్యర్థించారు. శ్రీ వెలువోలు సీతారామయ్య మోపర్రు గ్రామనివాసులు మాజీమంత్రియైన శ్రీ కల్లూరి చంద్రమౌళి ఛాయాచిత్రాన్ని ఆవిష్కరిస్తూ వారి గుణగణాలనుగూర్చి ప్రస్తుతించారు.

సభాధ్యక్షులు శ్రీ మేడూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ, శ్రీ చంద్రమౌళి ఆదర్శంకోసం నిలబడే వ్యక్తి అని అన్నారు. శ్రీ చంద్రమౌళి మాట్లాడుతూ వైదికశక్తినీ శీలవంతదనూ పెంపొందింపజేసేదే విద్య అనీ అలాంటి విద్య నేర్పబడినవాడే దేశంలో సుస్థిర శాంతి పంపదలు ఏర్పడటంగానీ దేశం పురోగమించటంగానీ జరుగుతుందన్నారు.

శ్రీ జంధ్యాల పాపయ్యశాస్త్రి దీక్షితులు ప్రభృతులు ప్రసంగిస్తూ, బాలబాలికలు పరిఅయిన, సాధ్యత గల భావి భారత పౌరులుగా రూపొందింపబడాలంటే ప్రాథమిక దశలోనే వారికి పరిఅయిన గుణగణాలు అలవడేటట్లు చూడాలన్నారు.

జిల్లావిద్యా శాఖాధికారి శ్రీ వీరయ్య చౌదరి మాట్లాడుతూ భాషా ప్రాధాన్యం గుర్తించి, బాలబాలికలు చిన్నవాటి నుంచే పరిగా భాషను నేర్చుకొనాలన్నారు.

జిల్లా పరిషత్ కార్యదర్శి శ్రీ రామదాసు మాట్లాడుతూ మోపర్రు హైస్కూలు అభివృద్ధిగావటానికి జిల్లా పరిషత్ ఎన్నడూ అండగా నిలవదనీ, ఈ విధమైన పోటీని కామిస్తున్నామని పరిషత్ చైర్మన్ శ్రీ మేడూరి నాగేశ్వరరావు విద్యాభివృద్ధి విషయంలో చాలా కృషి చేస్తున్నారనీ అన్నారు

డాక్టరు కె వీరయ్య చౌదరి వందన సమర్పణతో సభ సమాప్తమయింది.

వృద్ధాప్యపు పింఛన్లకు అదనపు గ్రాంటు

అసెంబ్లీలో ముఖ్యమంత్రి సూచన

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, మార్చి 19

వృద్ధాప్యపు పింఛన్ల పథకానికి బడ్జెటులో 25 లక్షల స్వల్ప మొత్తాన్ని మాత్రమే కేటాయించినప్పటికీ ఈ పథకం కింద వీలైనంత ఎక్కువ మందికి సౌకర్యం చేకూరేటు చూడాలని కలెక్టర్లకు ఇతర అధికారులకు ఆదేశాలివ్వడమైనదని ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

రాష్ట్రంలోని అర్హుడైన ప్రతివ్యక్తికీ ఈ పథకం కింద లాభం కలుగాలన్నదే ప్రభుత్వ అభిమతమని ఆయన అన్నారు

అవసరమైతే ప్రభుత్వం గ్రాంటును హెచ్చించగలదని కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు.

దరఖాస్తు చారులు చేయవలసి వయస్సు ధృవీకరణ పత్రం జారీచేసే పద్ధతిని సులభీకరించాలన్న ప్రతిపక్ష ప్రతిపాదనను ముఖ్యమంత్రి ఆమోదించారు వయస్సు ధ్రువీకరణ పత్రాలు జారీచేసే బాధ్యత మెడికల్ ఆఫీసర్లకివ్వాలా లేక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఇవ్వాలా అన్న విషయం ప్రభుత్వం పరిశీలించగలదని ముఖ్యమంత్రి అన్నారు.

1964 65 పంట కాలంలో రాష్ట్రంలో సహకార చక్కెర ఫ్యాక్టరీల ద్వారా సాధించిన ఫలితాలు 1965 జూన్ తరువాతగాని తెలియవని, సహకార శాఖ వార్షిక లెక్కలు జూన్ 30కి పూర్తి అవుతాయని ముఖ్యమంత్రి శ్రీ రాజగోపాల నాయుడు ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

1963-64 సంవత్సరంలో ఏటికొప్పాక సహకార చక్కెర ఫ్యాక్టరీకి 6 లక్షల 10 వేల నికర లాభం వచ్చిందనీ, అనకాపల్లి ఫ్యాక్టరీకి 33 లక్షల నికర లాభం వచ్చిందని ఆయన తెలియజేశారు.

నష్టాలుపొందిన ఫ్యాక్టరీల వివరం క్రిందివిధంగాఉంది. చోడవరంఫ్యాక్టరీ 12లక్షల 35 వేలు పాలకొల్లు ఫ్యాక్టరీ 46లక్షల 4వేలు అమురాల వలస 9 లక్షల 12వేలు చిత్తూరుఫ్యాక్టరీ 20 లక్షల 96వేలు కాండవ ఫ్యాక్టరీ 35 వేలు

గూడూరులోని మైసైట్ ఫ్యాక్టరీకి విపరీతంగా నష్టంవచ్చిందని, ఆస్కంటూర్స్ బకాయిలు చెల్లుబడికాకుండా ఉండిపోయాయని ముఖ్యమంత్రి శ్రీ వెలువోలు సత్యనారాయణకు తెలిపారు

ఫ్యాక్టరీ ప్రైవేటు కంపెనీ యాజమాన్యంలోఉండెదని, ఫ్యాక్టరీ తనంతటదానే స్వచ్ఛందంగా మూత పడిపోయిందికాబట్టి ప్రభుత్వం దాని పునరుద్ధరణకేం చేయలేకపోయిందని ముఖ్యమంత్రి అన్నారు.

రామచంద్రపురం అనుబంధి పరిశ్రమలు

రామచంద్రపురంలో ప్రారంభించనున్న అనుబంధ పరిశ్రమలకు చెరకుగడ కియా నిపుణులు తోడ్పాటు నివ్వడానికి అంగీకరించినట్టు డాక్టర్ యం. యస్. ఓబ్లీనరసయ్య శ్రీ సత్యనారాయణ రాజుకు చెప్పారు.

రాష్ట్రంలో తగరంగనులు ఎక్కడా లేవని ముఖ్యమంత్రి శ్రీయం పిచ్చయ్య ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ చారిత్రక రికార్డుల సర్వేసమితి రెండవ సమావేశం సెప్టెంబరు 19న తిరుపతిలోజరిగినప్పుడు తెలుగుజిల్లాలకు చెందిన 1836 నుండి 1857 వరకటి రికార్డులను ప్రకటించాలని మదరాస్ ప్రభుత్వాన్ని కోరడానికి నిర్ణయం గైకొనడం జరిగినదని, మదరాసులోగల ప్రాచ్యాభాషలవ్రాతప్రతుల గ్రంథాలయంలో భద్రపరచిన రికార్డుల ప్రతులను సంపాదించ వలసి ఉందని సాంస్కృతిక వ్యవహారాల శాఖ మంత్రి శ్రీ యం ఆర్. అప్పారావు శ్రీ యుతులు ఏ. పర్వేశ్వరరావు, వి. సత్యనారాయణ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అన్నారు.

1836 సంవత్సరం నుండి 1857వసంవత్సరం వరకటి చారిత్రక రికార్డులు మెకంజీ సేకరించినవి అవసరం కాబట్టి వాటిని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికిఅందజేయాలని మద్రాస్ ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని, మద్రాస్ ప్రభుత్వం నుండి ఇంకా సమాధానం అందవలసి ఉన్నదని మంత్రి చెప్పారు.

భద్రాద్రి రామాలయ పునరుద్ధరణ నిధి

భద్రాద్రి రామాలయ పునరుద్ధరణ సంఘం 19,44 784 రూపాయలనిధిని పేకరించిందని దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి శ్రీ ఆలపాటి వెంకట్రామయ్య శ్రీ పి. రాజగోపాల నాయుడుకు తెలియజేశారు. ఆ నిధిలో నుండి 16 93 933 రూపాయలు ఆలయ పునరుద్ధరణకు వ్యయపరచడం జరిగిందని ఆయన తెలిపారు. ఇంతవరకు జరిగిన పని అభివృద్ధి గురించి తెలుపుతూ గర్భగుడిని కూల్చివేసిన తరువాతపునర్నిర్మాణమింతవరకు జరుగలేదని ఇంతవరకు పూర్తిఅయిన పనులు శిలాయంనుండి తిరుమల తిరుపతి దేవస్థానం వరకు రోడ్డు చంద్రమౌళి సదనం, ఘాట్ రోడ్డుపై కల్యాణకట్ట, కళ్యాణమండపం తిరుపతి దేవస్థానంవద్దకం, అలయధర్మశాల ఇంకా జరుగవలసున్నవని మరమ్మతు అని మంత్రి తెలిపారు.

భద్రాద్రి రామాలయ పునరుద్ధరణ విషయమై తమ అభ్యర్థనలను పరిగణించానికి 1964 సంవత్సరం డిసెంబరు 1 న సత్యాగ్రహం జరిగిన మాట వాస్తవమేనని మంత్రి అంగీకరించారు. దేవాలయ నిర్మాణంలో జాప్యం తగ్గించాలని వారు కోరారు. 1965 జనవరి 27 వ తేదీన కొత్త కమిటీని ఏర్పాటుచేయడం జరిగిందనీ, యీ కమిటీ ఇప్పుడు పనిని సాగిస్తున్నదని మంత్రి చెప్పారు.

యంఏ.పరీక్షాఫలితాలలో తృతీయశ్రేణి రద్దు సమస్య

న్యూఢిల్లీ మార్చి 19

విశ్వవిద్యాలయాల గాంట్లు సంఘం నెలకొల్పిన పరీక్షల సంస్కరణ సంఘం యం ఏ పరీక్షా ఫలితాల విషయంలో మూడవశ్రేణిని రద్దుచేయాలని సిఫార్సు చేసిందనీ, గ్రాంట్లసంఘంపై సిఫార్సును అభిప్రాయాలకొరకు వివిధ విశ్వవిద్యాలయాలకూ పంపినదని, 1964 మార్చిలో జరిగిన గ్రాంట్ల సంఘం సమావేశంలో, వివిధ విశ్వవిద్యాలయాల అభిప్రాయాలను పరిశీలించి, యీ విషయంలో తరువాతి చర్యతీసుకునే అధికారం ఆయా విశ్వవిద్యాలయాలదేనని తెలియచేసినదనీ కేంద్ర విద్యామంత్రి శ్రీ యం. సి చాగ్లా నేడు రాజ్యసభలో వెల్లడించారు



5 హెచ్ పి 1400 ఆర్.పి.యం.

రైతులకు చక్కని అవకాశం

యం.కె. ఆయిల్ ఇంజన్లు ఇప్పుడు తక్కావీపై రెడీ స్టాకునుండి లభించగలవు

సర్క్యులర్ నెం. హెచ్ పి. యస్ (4) 7240/64 తేదీ 16-3-65 ద్వారా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ డైరెక్టరు ఆమోదంపొందినది

సంప్రదించండి:

ఆంధ్రప్రదేశ్‌కు సోల్ డిస్ట్రిబ్యూటరు

ది అగ్రికిల్చరల్ ఇంజనీరింగ్ కంపెనీ

4 అండ్ 5 దుర్గాభవన్, రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్

ఫోన్: 74779 గ్రామ్: AGRIENGCO

(S K P)

రక్షణ నిబంధనల క్రింద అశ్లీల చిత్రాలు, సాహిత్యం నిషేధం

పార్లమెంట్ సభ్యుల అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 19 యు ఎస్ ఐ

చలనచిత్రాలవల్ల భారతీయయువతీ యువకులపై పడుతున్న నీతి బాహ్యమైన ప్రభావాలపట్ల లోక్ సభ సభ్యులు నేడు ఆందోళన ప్రకటించారు ఈ నైతిక పతనాన్ని వెంటనే అరికట్టవలసిన అవసరమెంతైనా ఉన్నదని వారు అభిప్రాయపడ్డారు.

సినీ పత్రికలపై ప్రభుత్వం గట్టి నిఘా ఉంచాలని సీనియర్ కాంగ్రెసు సభ్యుడు శ్రీ చపలకాంత భట్టాచార్య సూచించారు

యువతీ యువకులలో ఉద్రేకాన్ని రెచ్చగొట్టే అశ్లీల సాహిత్యం దేశీయ విదేశీయ చలన చిత్రాలు, స్త్రీలు ధరించే బిగుతు దుస్తులు పోస్టర్లు ఫొటోలు మొదలైన వాటిని సభ్యులు ఖండించారు

దేశరక్షణ నిబంధనల క్రింద అశ్లీ చిత్రాలను, సాహిత్యాన్ని నిషేధించాలని సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు.

కాంగ్రెస్ సభ్యులేకాక, జనసంఘం స్వతంత్రపార్టీల సభ్యులు కూడా ఈ విషయంలో ప్రభుత్వాన్ని ఏకకంఠంతో విజ్ఞప్తి చేశారు.

సోవియట్ ప్రభుత్వానికి ప్రధాని అభినందన

న్యూఢిల్లీ, మార్చి 19 యు. ఎస్. ఐ

పరిభ్రమిస్తున్న రొదసీ నౌకనుండి సోవియట్ వ్యోమగామి లెఫ్టినెంట్ కర్నల్ లియోనోవ్ బయటకు వచ్చి తిరిగి లోనికి వెళ్ళినందుకు రష్యా ప్రభుత్వాన్ని ప్రధానిలాల్ బహదూర్ శాస్త్రి నేడు అభినందించారు.

ఈ సాహసకార్యంపై వ్యాఖ్యానిస్తూ ఇది మహాద్భుత సాహస కార్యమని మమ్ములను ఆనంద పారవశ్యంలముచేసిందని" శ్రీ శాస్త్రి అన్నారు

వ్యాసరచన పోటీలో విద్యార్థులకు బహుమతి ప్రదానం

పంగారెడ్డి, మార్చి 19

పంగారెడ్డి, సహకార పంపిణీ సంఘాల డిప్యూటీ రిజిస్ట్రార్ శ్రీ యు ఆదామ్ మెదక్ జిల్లాలోని హైస్కూలు విద్యార్థులకు సహకారోద్యమంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

విశేషమైన విద్యార్థులకు యీ సంవత్సరం మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ భాదర్ బహుమతులు పంచిపెట్టారు.

భారత స్వాతంత్ర్యోద్యమచరిత్ర

హిందీ గ్రంథం తొలిసంపుటి త్వరలో ప్రచురణ

న్యూఢిల్లీ మార్చి 19

భారత స్వాతంత్ర్యోద్యమ చరిత్ర అన్న హిందీ గ్రంథం తొలి సంపుటి ముద్రణ రాదావు పూర్తికావచ్చినందున త్వరలోనే వెలువడగలదనీ ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కేరళ, ఒరిస్సా, పంజాబ్ రాష్ట్రాలు ఆ సంపుటిని ప్రాంతీయ భాషలలో ప్రచురించడానికి కృషి చేస్తున్నాయనీ కేంద్ర విద్యామంత్రి శ్రీ యం సి చాగ్లా నేడు రాజ్యసభలో శ్రీ వి యస్ భార్గవ ప్రశ్నకు యిచ్చిన సమాధానంలో తెలియచేశారు.

కారట్

పైస 4 మాత్రం

CARAT
MADE IN INDIA
FINEST IMPORTED STEEL

అన్నిచోట్ల దొరకును

ఓరియంట్ కాస్మెటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు

నగరంలో ప్రధాని కార్యక్రమ వివరాలు

హైదరాబాద్, మార్చి 18

ప్రధాన మంత్రి లాల్ బహాదుర్ శాస్త్రి 20 వ తేదీ సాయంత్రం 5-15 లకు బేగంపేట విమానాశ్రయం నుండి అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజీకి ఈ క్రింది రోడ్డు మార్గాన కారులో వెళ్ళుతారు ప్రయాణం చేయు కారు విమానాశ్రయం పాలోరోడ్డు "టి" జంక్షన్ కుడి ప్రక్కకు మళ్ళి మడ్ ఫోర్టు టి జంక్షన్, చెలిగ్రాఫ్ ఆఫీసు చౌరస్తా నుండి ఎడమ ప్రక్కకు తిరిగి సర్దార్ పటేల్ రోడ్, ప్లాజాటాకీస్ చౌరస్తా హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ చౌరస్తా నుండి కుడిప్రక్కకు తిరిగి రాష్ట్రపతి రోడ్డు కర్బలామైదానం టి జంక్షన్ టాంక్ బండ్, సెక్రెటేరియట్, ఎ జి ఆఫీసు, టి జంక్షన్ నుండి కుడి ప్రక్కకు మళ్ళి ఖైరతాబాద్, మిదుగా అడ్మినిస్ట్రేటివ్ కాలేజి "వై" జంక్షన్ కు చేరి బెల్లా విస్టావద్ద ఆగుతుంది. ప్రధాని శాస్త్రి కారు సాయంత్రం 5-50 లకు అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి నుండి రాజేంద్రనగర్ లోని వ్యవసాయ విశ్వవిద్యాలయానికి "వై" జంక్షన్, ఖైరతాబాద్, సైఫాబాద్ పి. ఎస్, రవీంద్రభారతి వై జంక్షన్ నుండి కుడి ప్రక్కకు మళ్ళి కంట్రోల్ రూం అబ్దుల్ రహమాన్ పెట్రోల్ పంపు మీదుగా ఎడమ ప్రక్కకు తిరిగి ఫతే మైదాన్ సెలిబియన్ మదర్సా ఆలియా టి జంక్షన్ నుండి కుడిప్రక్కకు తిరిగి హైదరాబాదు స్టేట్ బ్యాంక్ ఎ బి డి రోడ్, ఆబిడ్ రోడ్, చౌరస్తా బిజాంషాహి రోడ్, మొజంజాహి మార్కెట్ చౌరస్తాల మీదుగా సుల్తాన్ బజారు రోడ్డుకు చేరి అక్కడి "వై" జంక్షన్ నుండి ఎడమ ప్రక్కకు తిరిగి అప్జల్ గంజ్ టాకీస్ చౌరస్తా నుండి కుడిప్రక్కకు తిరిగి కొత్త బ్రిడ్జి నుండి కుడిప్రక్కకు మళ్ళి గవర్నమెంట్ మెటర్నిటీ ఆస్పత్రి హైకోర్టు మున్సిపాలిటీ బిడ్జి టి జంక్షన్ నుండి ఎడమ ప్రక్కకు మళ్ళి పెట్లబర్జ్, పెరేడ్ గ్రౌండ్ చౌరస్తా నుండి కుడిప్రక్కకు తిరిగి పెట్లాబర్జ్ గుడ్ విల్ రెస్టారెంట్ చౌరస్తా, ఆరోగ్య కేంద్రం వద్ద వాడ "టి" జంక్షన్ నుండి కుడిప్రక్కకు మళ్ళి బహాదుర్ పురా రోడ్, "టి" జంక్షన్, నుండి ఎడమ ప్రక్కకు తిరిగి బహాదుర్ పురా, రోడ్ పంషాబాద్ రోడ్ మండి అరమైలు దాటాయి వద్ద కుడిప్రక్కకు తిరుగుతుంది ప్రధాని లాల్ బహాదుర్ శాస్త్రి ఆ రోజు హోటల్ లో రాజభవన్ కు తిరిగి వెళ్ళుతారు.

ఆయన రాజభవన్ నుండి ఫెయిర్ లాన్స్ లో జరిగే విందుకు రాత్రి హాజరు కావడానికై 8-25 లకు రాజభవన్ రోడ్డు, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి వై జంక్షన్ నుండి కుడిప్రక్కకు తిరిగి ఫెయిర్ లాన్స్ కు చేరతారు. అదే హోటల్ లో రాజభవన్ కు తిరిగి వస్తారు.

21 వ తేదీ ఉదయం 8-50 లకు ఆయన ఎన్సిసి పరేడ్ గ్రౌండ్స్ వెళ్ళడానికి రాజభవన్ రోడ్డు, బెల్లావిస్టా "వై" జంక్షన్, ఖైరతాబాద్, సైఫాబాద్ పి ఎస్; రవీంద్రభారతి, వై జంక్షన్స్ నుండి కుడిప్రక్కకు మళ్ళి సర్దార్ పటేల్ శిలావిగ్రహం చౌరస్తా మీదుగా ఫతేమైదాన్, నిజాంకాలేజి టి జంక్షన్ నుండి కుడి ప్రక్కకు తిరిగి ఆబిడ్ రోడ్ చౌరస్తా నుండి కుడిప్రక్కకు మళ్ళి నిజాంపాహి రోడ్, మొజంజాహి మార్కెట్ చౌరస్తా నుండి కుడిప్రక్కకు తిరిగి గాంధీభవన్ రోడ్ మీదుగా ఎడమప్రక్కగా అజంతా గేట్ వద్దకు చేరుతారు.

12-30 కు ప్రధాని కాచీగూడా చప్పల్ బజారులో సిలత్పరుల్లా ఓరియంటల్ రిసెర్చి ఇన్స్టిట్యూట్ కు వెళ్ళడానికి నిజాంకాలేజి రూట్ మీదుగా బషీర్ బాగ్ చౌరస్తావద్ద కుడిప్రక్కకు మళ్ళి పాత ఎం ఎల్ ఎ క్వార్టర్స్ రోడ్డు నారాయణగుడా సిమెట్రీ నుండి ఎడమవైపుకు తిరిగి హిమాయత్ నగర్ పి. ఎస్. చౌరస్తావద్ద కుడివైపుకు మళ్ళి కాచీగూడా చౌరస్తావద్ద ఎడమకు తిరిగి కాచీగూడా స్టేషన్ రోడ్డు మీదుగా చప్పల్ బజార్ చౌరస్తావద్ద కుడి ప్రక్కకు తిరిగి ఓరియంటల్ ఇన్స్టిట్యూట్ కు చేరుతారు. 12-50 లకు ఓరియంటల్ రిసెర్చి ఇన్స్టిట్యూట్ నుండి రాజభవన్ కు చేరడానికి బషీర్ బాగ్ చౌరస్తావరకు పాతరూట్ లో ప్రయాణం చేసి నేరుగా సర్దార్ పటేల్ శిలాన్నిగహం చౌరస్తా కు చేరి కుడి ప్రక్కకు తిరిగి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ కు వెళ్ళిన తోవనే ప్రయాణం చేస్తారు మధ్యాహ్నం 2-50 లకు రవీంద్ర భారతికి వెళ్ళడానికి రాజభవన్ రోడ్ అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి వై జంక్షన్ ఖైరతాబాద్ సైఫాబాద్ పి. ఎస్. మీదుగా ప్రయాణం చేస్తారు 8-55 లకు రవీంద్ర భారతి నుండి జూబ్లీ హాల్ కు చేరడానికి రవీంద్ర భారతి వై జంక్షన్ నుండి కుడి ప్రక్కకు తిరిగి సర్దార్ పటేల్ శిలావిగ్రహం చౌరస్తా మీదుగా కుడిప్రక్కకు తిరిగి పబ్లిక్ గార్డెన్ ప్రధాన ద్వారం మార్గాన సర్దార్ పటేల్ శిలావిగ్రహం చౌరస్తా నుండి కుడిప్రక్కకు తిరిగి అబ్దుల్ రహమాన్ పెట్రోల్ పంపు సమీపాన ఎడమకు మళ్ళి పటేల్ మైదాన్ సెలిబియన్ మదర్సా ఆలియా టి జంక్షన్ నుండి కుడిప్రక్కకు తిరిగి ఎడమ వైపునకు మళ్ళి నిజాంకాలేజి గేట్ లో ప్రవేశిస్తారు.

7 గంటలకు నిజాంకాలేజి మెయిన్ గేట్ నుండి కుడిప్రక్కకు తిరిగి బషీర్ బాగ్ చౌరస్తా మరాటి లేడీస్ కార్నర్ లిబర్టీ టాకీస్, పంజాగుట్ట ట్రావెల్ పి.ఎస్ టి జంక్షన్ వద్ద కుడిప్రక్కకు తిరిగి టాంక్ బండ్, సికింద్రాబాద్ బోట్ క్లబ్, కర్బలామైదాన్, టి జంక్షన్ నుండి కుడిప్రక్కకు తిరిగి రాష్ట్రపతి రోడ్డు, హైదరాబాద్ స్టేట్ బ్యాంక్ చౌరస్తా నుండి ఎడమ ప్రక్కకు మళ్ళి సర్దార్ పటేల్ రోడ్డు, చెలిగ్రాఫ్ ఆఫీస్ చౌరస్తావద్ద కుడిప్రక్కకు మళ్ళి మడ్ ఫోర్టు పాలంరోడ్డు టి జంక్షన్ వద్ద కుడి ప్రక్కకు తిరిగి విమానాశ్రయం రోడ్డుకు చేరతారు.

చైనా దాడి సమయంలో కలకత్తా సమీపాన అమెరికా నౌక

స్పష్టీకరణకై ప్రధానికి ప్రతిపక్ష సభ్యుల లేఖ

న్యూఢిల్లీ, మార్చి 19 (యు.ఎన్ ఐ.)

1962లో మన దేశంపై చైనా దాడి జరిపినప్పుడూ నెహ్రూ అభ్యర్థనను పురస్కరించుకొని కలకత్తా సమీపంలో భారత దేశ భాగంలోని జలాలకు చెలు పలఅమెరికా ఒక విమానవాహక నౌకను నిలిపినదనే విషయాన్ని గురించి స్పష్టంగా ఒక ప్రకటన చేయవలసినదని కోరుతూ లోక్ సభలోని ఐదుగురు ప్రతిపక్ష సభ్యులు ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రికి లేఖ వ్రాసారు ఆ నౌకను అక్కడ ఉంచడంవల్లనే చైనా ఇండియా ముందుకు చొచ్చుకు రాకుండా ఆగిపోయినమాట కూడా నిజమేనా అని కూడా వారు ఆ లేఖలో ప్రశ్నించారు

ఈ సమాచారం నెహ్రూకుటుంబీకులకు లభించినట్టు శ్రీ సుధీర్ ఘోష్ రాజ్యసభలో వెల్లడించిన విషయాన్ని వారు ఈ సందర్భంలో పేర్కొన్నారు

నెహ్రూ ఆవిధంగా చేసారంటే నమ్మశక్యం కుదరకకుండా ఉన్నదనీ, అయినప్పటికీ ఈవిషయంలో అనుమానాలు తొలగించడానికి అవసరార్థంగా ఒక ప్రకటన చేయవలసినదనీ ప్రధానిని వారు కోరారు.

శ్రీయుతులు ఎస్. సి. చటర్జీ, తిరిపతి కుమార్ చౌధరి, ఎస్. ఎన్ బెనర్జీ పి కె వాసుదేవన్ నాయర్ ఎన్ శ్రీకాంతన్ నాయర్ లు ఈ లేఖ వ్రాసారు

ఫిజికల్ విద్యాపరీక్షలు

హైదరాబాద్, మార్చి 19

ఫిజికల్ విద్య హైయ్యర్ గ్రేడు ప్రాక్టికల్ పరీక్షలు హైదరాబాదులో మార్చి 24వ తేదీనుండి ప్రారంభమౌతాయని ప్రభుత్వ పరీక్షల కమిషన్ ప్రకటించారు. ఈ పరీక్షలో పాల్గొనడానికి నామోదు అయిన అభ్యర్థులు పరీక్షలు, జరిగే స్థలం, సమయమునకు సంబంధించిన వివరాలను హైదరాబాద్ గగన్ మహల్ రోడ్డులోని ప్రభుత్వ ఫిజికల్ విద్యా కళాశాల ప్రిన్సిపాల్ నుండి తెలుసుకోవచ్చును.

అవసరమైనప్పుడు ప్రైవేటు హాస్టళ్ళు ప్రభుత్వ స్వాధీనం

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి హామీ

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్ మార్చి 19

ప్రైవేటు యాజమాన్యంలోని హాస్టళ్ళను ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాన్ని అవసరమైన సందర్భాలలో అమలుపరచడం జరుగుతుందని సాంఘిక సంక్షేమ శాఖమంత్రి శ్రీ టి ఎన్. సదాలక్ష్మి హామీ ఇచ్చారు.

తెలంగాణాకు చెందిన వెనుకబడిన తరగతులు, షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగల సమావేశానికి ఇక్కడ జరిగిన సందర్భంలో గత మంగళవారంనాడు ప్రసంగిస్తూ ఆయన పై విధంగా హామీ ఇచ్చారు.

ఈ సమావేశానికి శ్రీ హయగ్రీవాచారి అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు జె. వెంగళరావు వి. రామారావు ప్రభృతులు ఈ సందర్భంలో ప్రసంగించారు శ్రీయుతులు ఎస్. నిరాలాయ్ నారాయణ రెడ్డి మహేంద్రనాథ్ కూడా ప్రసంగించారు శ్రీమతి సుమిత్రాదేవి శ్రీ జి పైదయ్య చర్చలో పాల్గొన్నారు.

శ్రీ కె. శాంతయ్య అంతకుముందు పాగుతుందని చెప్పారు.

పంజగుట్ట నేషనల్ హాట్స్ యూనియన్ ఎన్నికలు

హైదరాబాద్, మార్చి 18

పంజగుట్ట గుడిసెల బస్తీవారు ఈ నెల 14వ జరిగిన ఒక సర్వసభ్య సమావేశంలో నేషనల్ హాట్ యూనియన్ పేర ఒక సంఘాన్ని స్థాపించుకున్నారు

శ్రీ ఎ నరసింహా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో దిగువ కార్యవర్గం ఎన్నికైనది.

శ్రీ నరసింహా సలహాదారు, కోశాధికారి, శ్రీ మహమ్మద్ అబ్దుల్, అజీజ్ అధ్యక్షుడు, శ్రీ జానీఖాన్ ఉపాధ్యక్షుడు, శ్రీ మహమ్మదీ సర్వర్ ఖాన్ ప్రధానకార్యదర్శి మహమ్మద్ యూసుఫ్ సహాయకార్యదర్శి శ్రీ ఎ పాపారావు మరి పద్నుగురు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

గంగిపల్లిలో గ్రామ సహాయకుల శిక్షణశిబిరం

కరీంనగర్, మార్చి 19

కరీంనగర్ సంక్షేమసమితి పరిధిలోని గంగిపల్లి గ్రామంలో ఈ నెల 13 నుండి 15 తేదీవరకు గ్రామసహాయకుల శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు సమితి అధ్యక్షులు శ్రీ ఇ గోపాలరావు శిబిరానికి ప్రారంభోత్సవం చేశారు వ్యవసాయ పశుసంక్షేమం సహకారం పొంచుర విద్యా మొదలైన రంగాలలో మమారు 40 మందికి శిక్షణయిచ్చారు

వివిధ అభివృద్ధి కార్యక్రమాలను చిత్రీకరించే ఒక ప్రదర్శనాన్ని ఏర్పాటు చేశారు.

15వ తేదీన జరిగిన బహిరంగసభకు శ్రీ జె మధుసూదనరావు అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షులు శ్రీ ఇ. గోపాలరావు మాట్లాడుతూ పొదుపు అలవరచుకోవలసినదిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు వ్యవసాయ ఉత్పత్తులను పెంపు చేయడానికి నవీన పద్ధతులను అనుసరించవలసిందిగాను స్థానిక మ్యాలు భవనాలకు విరివిగా విరాళాలిచ్చి విద్యాభివృద్ధికి తోడ్పడవలసిందిగా గ్రామస్థులకు విజ్ఞప్తి చేశారు

జిల్లా జూనియర్ సంక్షేమాధికారి శ్రీ ఎస్. రామ్మోహన్ రావు ఎస్ ఇ శ్రీ వాలాయుధంగారు ప్రసంగించారు.

జపాన్ రాకెట్ ప్రయోగం

టోక్యో, మార్చి 19 (రాయిటర్)

జపాన్ నిన్నటిరోదసిలో 690 మైళ్ళ ఎత్తుకు ఒక రాకెట్ ను ప్రయోగించింది



వైస్ మెన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వై. ఎమ్. సి. ఎ. హాలులో కీరనకేపరి కేశవదాస్ వివేకానందుని జీవితంపై హరికథా కాలక్షేపం జరిపినప్పటి దృశ్యం

మలేసియా ఉపప్రధాని తున్ రజాక్ ఢిల్లీరాక

న్యూఢిల్లీ, మార్చి 19 (పి టి ఐ)

మలేసియాపై ఇండోనేసియా దురాక్రమణకు వ్యతిరేకపునిరసనే శాంతి పరిరక్షణకు అవకాశం శూన్యమని మలేసియా ఉపప్రధాని తున్ అబ్దుల్ రజాక్ గత రాత్రి ఇక్కడ చెప్పారు

ఇండియాలో మూడురోజుల అధికార పర్యటనకై తున్ రజాక్ ఇక్కడకు వచ్చినవెంటనే పాలంవిమానాశ్రయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ పరస్పర విభేదాలు ఏవైనప్పటికీ ఒక దేశం మరొక దేశంపైకి సైన్యాలను పంపే అధికారంలేదని అన్నారు

విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ తున్ రజాక్ కు స్వాగతం చెప్పారు ఆసియాఫ్రికా దేశాల పర్యటనలో భాగంగా ఆయన ఇక్కడకు వచ్చారు.

ఇండోనేసియా పాల్పడుతున్న దురాక్రమణవల్లనే ఆగ్నేయాసియాలో చిక్కు పరిస్థితి ఏర్పడిందనీ శాంతి పరిరక్షణను ప్రెసిడెంట్ సుకర్నో యత్నాలను వాంఛిస్తున్నప్పటికీ వీక్షణంలోనైనా అది సాధ్యమేనని మలేసియాఉపప్రధాని అన్నారు -ఇండియా మలేసియా మధ్య అత్యంత సన్నిహితమైత్రి కలదని ఆయన చెప్పారు.

నర్సంపేటలో లేడీ డాక్టరు లేని ప్రసూతి కేంద్రం

నర్సంపేట, మార్చి 19

నర్సంపేటలో ప్రసూతి కేంద్రము స్థాపించి కొన్ని సంవత్సరాలు కావస్తున్నది కాని ఇంతవరకు లేడీ డాక్టరు నియామకం జరుగలేదు.

తాలూకాలో గ్రామాల నుండి ఈ ప్రసూతి కేంద్రానికి, గర్భిణీ స్త్రీలు, మరియు ఇతరరోగులు వందల కొలది రావడం జరుగుతున్నది. కాని, పనే రోగులకు పరీక్షైనమందులు,మంచాలు లేక, అనేకవిధముల బాధలకు లోనుకావలసి వస్తున్నది. గర్భిణీ స్త్రీల వ్యాధులు, తెలుసుకునే అనుభవముగల వారుగాని, లేక, లేడి డాక్టరు గాని లేకపోవటవల్ల ఎన్నో అవస్థలకు గురికావడమేకాకుండ కొందరి ప్రాణాలు కూడా కోల్పోవడం జరుగుతున్నది

నర్సంపేట బస్టాండు పరిస్థితికూడా అధ్వాన్నంగా ఉంది నిలువ నీడలేదు. మండుటెండలో బస్సులోనుండి పడిగాపులుకాస్తూ ఉండవలసివారవడంవల్ల ప్రయాణీకులు స్త్రీలు పిల్లలతో విపరీతంగా బాధపడుతున్నారు.

నర్సంపేట గ్రామ పంచాయతి ఏర్పడి ఇంతకాలమైనా కనీసం ఒక పర్యాయమైనా గ్రామ సభ జరుగలేదు. ప్రజల సమస్యలనుగురించి పట్టింపుతో పోరాడటానికి ఇటీవల ఇక్కడొక అభ్యుదయ సమితిని ఏర్పాటుచేశారు దిగువవారు సమితికి ఎన్నికైనారు

అధ్యక్షుడు శ్రీ టి లక్ష్మీనారాయణ కార్యదర్శి శ్రీ యన్. అయిలయ్య కార్యవర్గ సభ్యులు కే. రామస్వామి శ్రీ బి. అంపయ్య శ్రీ టి కొండయ్య (వ్యవ)

బెల్లంపల్లిలో కార్మిక నాయకుని ఊరేగింపు

బెల్లంపల్లి, మార్చి 19

రామకృష్ణపురం గని కార్మికుల సంఘం ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ అనుబంధ సంఘం సహాయ కార్యదర్శి శ్రీ సి హెచ్ నారాయణ ఈ నెల 7 నుండి 12 వరకు విజయవంతంగా ప్రాయోపవేశం జరిపారు.

బెల్లంపల్లి మండల కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాంతారావు మరియు కార్మిక సంఘ సహాయ కార్యదర్శి శ్రీ సి హెచ్ నారాయణను ఊరేగించారు. ఈ యాత్ర మార్చి 7 నుండి 12 వరకు కొనసాగిన ప్రాయోపవేశం చేశారు. మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు శ్రీ యం రాజమల్లు ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు. కార్మిక నాయకులు శ్రీయుతులు పాపిరెడ్డి ఆర్ రూపారెడ్డి ప్రసంగించారు. మండల కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ భాస్కర్ రావు సమర్పణ చేశారు.

హరిజన హాస్టళ్ల మేనేజర్ల మహాసభ

నగరంలో మార్చి 22నప్రారంభం

హైదరాబాద్ మార్చి 19

ఆంధ్రప్రదేశ్ చర్మకార హరిజన హాస్టళ్ళ మేనేజర్ల సాంఘిక కార్యకర్తల మహాసభ మార్చి 22 న సాయంత్రం 5 గంటలకు సౌదరాజాద్ బృందావన హోటల్ లో జరుగుతుంది పి సి సి అధ్యక్షుడు శ్రీ పి తిమ్మారెడ్డి మహాసభను ప్రారంభిస్తారు. కాసినపభ్యులు శ్రీయుతులు టి వి రాఘవులు కత్తి శాంతయ్య వి రామారావు పి పోతుల గున్నయ్య ప్రసంగిస్తారు. విషయ నిర్ణయ సభ మార్చి21న సాయంత్రం 5 గంటలకు గార్డెన్ కేఫ్ లో జరుగుతుంది

రవాణాశాఖ మంత్రి పర్యటన

కార్మిక రవాణాశాఖమంత్రి శ్రీ వి వి గురుమూర్తి, మార్చి 23వ తేదీన మ 2-30 గంటలకు బయలుదేరి హనుమకొండ వెళారు అదేరోజు రాత్రి 11-30 గంటలకు రాజధానికి తిరిగి వస్తారు వరంగల్లు జిల్లాలో భద్రకాళి పోటీలలో పాల్గొన్న విజయం మిల్లు యజమానులకు యజమానులకు హనుమకొండలో ఆయన బహుమతి ప్రదానంచేస్తారు కిరాణమర్చంట్సు సంఘానికి కూడా ఆయన ప్రారంభోత్సవం చేస్తారు

రేంజర్ నౌక ప్రయోగానికి అమెరికా సన్నాహాలు

కేప్ కెనెడి (ఫ్లోరిడా) మార్చి 19

అమెరికా వచ్చే ఆదివారం మార్చి21 నాడు కేమేరాలు అమర్చిన తొమ్మిదవ రేంజర్ వ్యోమ నౌకను చంద్రగోళానికి గురిపెట్టి పంపుతుంది. రేంజర్ రాకెట్లలో ఇది చివరిది

ఇది 800 పౌనుల బరువుండే వ్యోమ నౌక. చంద్రగోళంమీద గల ముఖ్యమైన ప్రదేశాలలో ఒకదానికి-బహుశా అల్ఫాన్సోవస్ క్రేటర్ అనే పల్లపు ప్రదేశానికి ఒకదానికి ఫోటోలు తీయడానికి ఈ రేంజర్ రాకెట్ ప్రయోగిస్తారు. ఈ పల్లపు ప్రదేశంలో ఎగిసే వాయు ఊటలు ఉన్న జాడలు కనుపిస్తున్నాయి, దీనిని బట్టి చంద్రగోళ ఉపరితలం అంతా చల్లని ప్రదేశంగా ఉండదనిపిస్తున్నది

ఈ రేంజర్ ప్రయోగం ఆదివారం లోపల జరగదని అమెరికా అంతరిక్ష విషయాల సంస్థ (నాసా) ఒక ప్రకటనలో తెలిపింది. వాతావరణం సరిగా లేక పోయినా, సాంకేతిక సంబంధమైన ఇబ్బందులేవైనా ఏర్పడినా ఇంకా ఆలస్యం కావచ్చు.

పడవ, ఎనిమిదవ రేంజర్ రాకెట్ల వలెనే తొమ్మిదవ రేంజర్ లో కూడా కొన్నివేల ఎనిపభోటోలు తీయటానికి వీలుగా టెలివిజన్ కెమెరాలు అమర్చుతారు.

దీనిని అట్లాస్-వేగా రాకెట్ చేత ప్రయోగిస్తారు ఇది 65 గంటలు పయనించి చంద్రగోళాన్ని చేరి ఆగోళం మీద పరిభ్రమించేముందు కొన్ని వేల ఫోటోలు తీస్తుంది

చంద్రగోళానికి రాకెట్ ను పంపటానికి మార్చి 21-26 మధ్య అనుకూల కాలం అని నాసా తెలిపింది తొమ్మిదవ రేంజర్ ను ఆ వ్యవధిలో ప్రయోగించటం కుదరకపోతే, దీనిని నిరవధికంగా వాయిదా వేస్తారు.

పడవ ఎనిమిదవ రేంజర్ రాకెట్ల ద్వారా లభించిన 10,000 పైచిలుకు ఫోటోలమీద చంద్రగోళపు మెత్తని ఉపరితలం (మేరియా సైదాలు మొత్తం మీద సరళంగా ఉన్నాయనీ, అక్కడికి వెళ్ళి మనుషులు దిగటానికి వీలున్నదని తెలింది ఈ రేంజర్ ప్రయోగాల అనంతరం నిర్మానుష్య వ్యోమ నౌకలు నిదానంగా దిగి చంద్ర ఉపరితలం ఎంత గట్టిగా ఉంటుందో, ఎంత ఉధృతాన్ని తట్టుకోగలదో దాని స్వరూపం ఎట్లా ఉంటుందో పరిశీలించాలి

యాదగిరిలో బ్రహ్మోత్సవసందర్భంగా నాటక ప్రదర్శనం

ఘనసిగిరి మార్చి 19

యాదగిరిగుట్టపై శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవముల సందర్భమున పదునొకండవ రోజు 19 శుక్రవారం రాత్రి 10 గంటలకు భారతీయ సాంస్కృతిక సమితి భువనగిరి "గిరి బాలి" పేరు సమితి వారి నాటక ప్రదర్శనమంటపంలో అన్నీ పోగొట్టుకొని మరళా బంధువులతో కలిగిన మీద వాసుదేవరావు గారి కాలక్షేపం జరిగింది. ఆ రోజు ఉదయం గ్రామ పంచాయతి వారు ఎంపి గ్రామస్థులకు అన్నదానం కార్యక్రమం చక్కగా నడిపారు.

సంఘ వ్యతిరేకచర్యలు నేరాలుగా పరిగణనకు లా కమిషన్ పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 19 (పి. టి. ఐ)

అవినీతి నిర్మూలనపై పంజాబ్ కమిటీ సిఫార్సులు చేసినట్టు సంఘ వ్యతిరేకచర్యలనూ, ఆర్థిక మోసాలు ఉల్లంఘనలనూ సంబంధించిన అంశాలను భారత శిక్షాస్మృతిలో చేర్చే విషయాన్ని పరిశీలించవలసినదిగా లా కమిషన్ ను కోరడం జరిగింది.

దేశ ఆర్థికాభివృద్ధికి భంగం కలిగించడం, వస్తువుల ఎగవేత లైసెన్సులు జారీ, కాంట్రాక్టులు ప్రభుత్వ ఆస్తి అమ్మకం మొదలైన విషయాలలో ప్రభుత్వోద్యోగి తన అధికారాన్ని దుర్వినియోగపరచుకోవడం, కాంట్రాక్టుకు విరుద్ధంగా వ్యక్తులు, పారిశ్రామిక సంస్థలు, వాణిజ్యసంస్థలు వస్తువులు సరఫరా చేయడం అక్రమలాభార్జన, అక్రమనిల్వలు, బ్లాక్ మార్కెట్, ఆహారపదార్థాలు, మందులు కత్తి మొదలైనవి ఈ ఇందులో ఉన్నాయి,

సంగీత, నాటక కళల అభివృద్ధికి కోటి రూపాయల కేటాయింపు

రాజమండ్రి, మార్చి 19 (పి టి ఐ)

సంగీత, నృత్య, నాటక కళల అభివృద్ధికొరకు కోటి 35లక్షల రూపాయల మేరకు వాల్లవ ప్రదేశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిధి కేటాయించినట్టు సాంకేతిక విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ టి ఆర్ దాసు ఇక్కడ తెలిపారు.

రామేర్ల రామారావు స్మారక కళా మందిరంవారు ఏర్పాటుచేసిన అఖిల భారత కళా ప్రదర్శనలు గత శనివారంనాడు ప్రారంభిస్తూ ఆయన పై విధంగా తెలిపారు.

కార్మిక సంఘాల ప్రపంచ సమాఖ్య కార్యవర్గ సమావేశం

ప్రాగ్, మార్చి 19 (ఎ ఎఫ్.పి)

ప్రపంచ కార్మిక సంఘాల అంతర్జాతీయ సమాఖ్య కార్యవర్గ సమావేశాలు మొన్న ఇక్కడ ముగిసాయి ఈ సమావేశాలు మూడు రోజులపాటు జరిగాయి

సమాఖ్యలక్ష్యసిద్ధి ఆర్థిక ఎదుర్కొనిన సంక్షోభ సమస్యలపై

వాణిజ్యవార్తలు

మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజిలో స్టాక్ స్టయిల్స్ కంపెనీల వాటాల ధర తగ్గుదల

మద్రాసు మార్చి 19

నేడు మద్రాస్ స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం మందకొడిగా సాగి షేరాలు గణనీయంగా కంపెనీల వాటాలకే పరిమితమైనాయి.

వ్లాంటింగ్స్‌లో పెరియకరమలై వాటాలధర 7 పైసలు పెరిగింది.

స్టాక్ స్టయిల్స్ వాటాల ధరలు తగ్గుస్థాయిలో ఉన్నాయి. మదురై మిల్స్ వాటాలధర 15 పైసలు సౌత్ ఇండియా విస్కోస్ వాటాల ధర 50 పైసలు తగ్గాయి.

మిశ్రమ జాబితాలో ఒక్క ఇండియా సిమెంట్స్ వాటాలలో క్రిందటి ముగింపు ధర స్థాయిలో జరిగిన స్వల్ప వ్యాపారం మినహా షేరాలు రీమీ జరగ లేదు.

ముగింపుధరలు, (మార్చి 19)

వాయిదాజాబితా:- దక్కన్ సుగర్స్ 10-00, బ్లూ మౌంటెన్స్ 2-06; కొచ్చిన్ మలబార్స్ 6-00; కన్నాలి టేక్ టాఫీ 24-75; పౌల్ట్రీ లాసీ వ్యాలీ 2-80; పెరియకరమలై 3-90 లక్ష్మి 129-50; మదురై 33-65; సౌత్ ఇండియా విస్కోస్ 106-50. తిరువాన్కూరు రేయాన్స్ 17-15; అలయ్యా మినియమ్ ఇండస్ట్రీస్ 18-10; అశోక్ లిల్యాండ్స్ 6-80; బాల్మియా సిమెంట్ 2-40; ఇండియా సిమెంట్ 4-98 మెట్టూరు కెమికల్స్ 13-80.

నగదు జాబితా:

భారతప్రభుత్వ రుణాలు 4 1/2 శాతం (1985) 99-85 4 1/2 శాతం (1986) 99-90, మద్రాసు ప్రభుత్వ రుణాలు 4 1/4 శాతం (1972) 96-80 4 1/2 (1974) 92-25

బ్యాంకులు:- ఇండియన్ బ్యాంకు 160-00, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు 149-25, పంజాబ్ నేషనల్ బ్యాంకు 20-62

సుగర్స్:- ఆంధ్ర 12-75, కావేరి 91-00, ఇఐడి. 34-62, కెసిపి. 22-30, మైసూరు 18-25.

రబ్బర్స్:- కైలాస్ 6-65, మలంకరా 16-50, రాజగిరి 23-55, వైకుంఠం 37-00.

టీ:- దేవపోలా 31-25, హైలెబురియా 12-60 హైల్యాండ్ 15-94. హన్‌సుఖ్ 23-00 పార్క్ సైడ్ 24-25 పీర్ మేడ్ 22-12, యునైటెడ్ నీలగిరి 22-12

కాఫీ:- కాఫీ ల్యాండ్స్ 17-30. రాజేంద్ర 12-10.

స్టాక్ స్టయిల్స్:- బెంగుళూరుఉలెన్స్ 281-00, బకింగ్ హామ్ 278-50 కోయంబతూరు కాటన్ 170-00. కోయంబత్తూరు పవర్ 240-50, ధనలక్ష్మి 182-00, మెట్టూరు 230-00, ప్రీమియర్ 264-00, రాజలక్ష్మి 88-00, వాసంత 228-00, వెంకటేశ్ 142-00

సిమెంట్స్:- ఒరిస్సా 11-70.

కెమికల్స్:- ఫ్యాక్స్ 4-95, తిరువాన్కూర్ కెమికల్స్ 19-20

ట్రాన్స్పోర్ట్స్:- స్టాండర్డ్ మోటార్స్ 10-00. ట్యూబ్ ఇన్వెస్ట్ మెంట్స్ 170-00.

మిశ్రమ జాబితా - విస్కీ 269-00 కార్బొరండమ్ 177-00, మద్రాస్ రబ్బర్ 9-85, ప్యాలెస్ కనెక్షనరీ 2-80. శ్యాలీస్ ఇండియా 117-20 టెక్స్‌టూల్స్ 127-50, యునైటెడ్ బ్రెవరీస్ 19-50, వెస్టర్న్ ఇండియా ప్లయివుడ్స్ 204-00.

యూనిట్ రేటు

బొంబాయి, మార్చి 19

యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు రేపటిరోజున 20వ తేదీన అమ్మకపుధర 10-55 వద్ద తిరిగి కొనుగోలుధర 10-05 వద్ద మార్పులేకుండా ఉంటాయి

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా, మార్చి 19

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి వ్యాపారంలో తగ్గుదల ధోరణి నేడుకూడ కొనసాగి పెక్కు కంపెనీల వాటాల ధరలు మరింత తగ్గుదలను సూచించాయి ముగింపు ధరలు (మార్చి 19)

గ్లియర్డ్ సెక్యూరిటీలు:- గెస్టీకీన్ 21-00, జి. కె. కాటన్ 8-05, హిందూ మోటార్స్ 16-22 ఇండియన్ అల్యూమినియమ్ 29-81, ఓరియంట్ పేపర్ 34-26, ఇండియన్ కాపర్ 3-10, ఇండియన్ ఐరన్ 21-62 కైపూర్ ఉడ్యోగ్ 9-31 కిశోరామ్ ఇండస్ట్రీస్ 23-69, రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 9-16.

నాన్ క్లియర్డ్ సెక్యూరిటీలు:-

3 శాతం రుణం (1970-75) 88-45

4 శాతం రుణం (1969) 98-58

బ్యాంకులు:- హిందూ కమర్షియల్ 9-75 యునైటెడ్ (10-00 కి-31.

కాటన్స్:- జయశ్రీ 11-19. న్యూ విక్టోరియా 1-00.

బోగు:- బెంగాల్ 22-00

సెంట్రల్ ఇండియా 8-06, వెస్ట్ ఘనిక్ 16-00

జనపనార:- హార్ట్ విలియమ్ 18-00

బూర్జా 13-94, సిల్మర్ల 6-44. న్యూ సెంచరీ 8-25 సూరాహ్ 17-00.

ఇంజనీరింగ్స్:- బ్రిటానియా 9-12 బర్న్ 247-00 కలకత్తాస్టీల్ 12-50, బాల్మియా బర్న్ 11-75. ఇండియన్ స్టీల్ అండ్ వైర్ 28-50, టెస్సిప్ 25-32, మార్టిన్ 3-44.

మిశ్రమ జాబితా:- మెటల్ బాక్స్ రెవర్ 5-37, బాల్మియా 12-37. సోప్ వ్యాలీ 5-50 కలకత్తా ఎలెక్ట్రిక్ 14-94 ఎగువ జమునా ఎలెక్ట్రిక్ 21-87, ఆంగ్లో ఇండియా 23-12, అసోసియేటెడ్ బ్యాటరీ 23-75 ఇంగ్లీష్ ఎలెక్ట్రిక్ 15-45. హిందూ డెవలప్‌మెంట్ 5-06, హిందూ లీవర్ 26-75 ఇంచెక్ పైప్స్ 7-00 మెటల్ బాక్స్ 28-00, ఇండియన్ ఆక్సిజన్ 20-94 జయశ్రీ టీ ఇండస్ట్రీస్ 14-31 నేషనల్ పైప్ అండ్ ట్యూబ్ 26-37, ఫిలిప్స్ ఇండియా 24-75 యూనియన్ కార్బైడ్ 50-50, సిర్పూర్ 10-87, ఇండియా సీమ్‌లిస్ 5-94

సుగర్స్:- రామ్‌నగర్ కేస 22-56, ఎస్ కె జి 7-44.

టీ:- విష్‌నాథ్ 12-25 ఎల్లెన్ బారీ 175-00, నగరఫార్మ్ 20-00, తెలోయ్ జాన్ 18-87.

ప్రిఫరెన్స్ వాటాలజాబితా:- టెక్ స్టయిల్ మెహిసరి (ద్వితీయ) 60-00

నూనెగింజల మార్కెట్

బొంబాయి, మార్చి 19

ముగింపుధరలు:-

ఆముదాలు జూన్) (పొరంభ ధర 77-20, కనిష్టధర 76-25, ముగింపు ధర 76-85 (మార్చి) 207-00.

వేరుసెనగ (రెడీ) 22-50, వేరుసెనగ నూనె (రెడీ) 20-65.

అవిసెలు మార్చి 44-75, (జూన్) 84-75.

హైదరాబాద్, మార్చి 19

రెడీ ధరలు:—

ఆముదాలు 78-00 ఆముదం 15-75 వేరుసెనగ 98-00, వేరుసెనగ నూనె 22-00, వేరుసెనగ కేకు 35-50.

హైదరాబాద్ స్టాక్ ఎక్స్ఛేంజి

హైదరాబాద్, మార్చి 19

నేడు హైదరాబాదు స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారధోరణి మందకొడిగా ఉండి షేరాలు రీమీ జరగ లేదు.

ముగింపు ధరలు (మార్చి 19)

అర్థికరీ వాటాలజాబితా:-

టెక్స్‌టయిల్స్: ఆజమ్‌జాహి 67-00 డి. బి- ఆర్, మిల్స్ 73-00; ఎమ్. ఎస్. కె. 1-50; సిర్ సిల్క్ 7-50. ఉస్మాన్ షాహి 63-00; సూర్యలక్ష్మి 10-00 ఎమ్మిగనూర్ స్పిన్నింగ్ 100-00. వెస్టన్ టెక్స్‌టయిల్స్ 75 00. తెలంగాణా స్పిన్నింగ్ 5-00.

ఇంజనీరింగ్స్:- ఆల్విన్ మెటల్స్ 11-25, కన్‌స్ట్రక్షన్ 20-00, మోనోడ్స్ ఇండియా 10-00, ఆంధ్రా ఫౌండ్రీ 5-00.

కెమికల్స్:- కెమికల్ ఫర్టిలైజర్స్ 7-50, పెయింట్స్ కెమికల్ అండ్ సింథటిక్స్ 4-44 కోరమాండల్ ఫర్టిలైజర్స్ 10-00,

మిశ్రమజాబితా:-

సింగరేణి బాలిస్ 9-75, అప్పర్ ప్లేట్ సిమెంట్స్ 36-00 పాటరీస్ 15-00, పవ్వులు సిమెంట్స్ 100-00 ఇండియన్ టెలిఫోన్స్ 100-00, ఆటోమోటివ్ లిమిటెడ్ 47-00, తుంగభద్ర ఇండస్ట్రీస్ 10-00.

బోనస్:- సిర్పూర్ పేపర్ 11-75; సుగర్స్:- నిజాం సుగర్ 58-40 (ఎక్స్ డివిడెండు).

సర్వీస్‌టీలు రుణాలు:-

ఆంధ్రప్రదేశ్ రుణాలు 4 3/4 శాతం (1970) 97-25, 4 1/2 శాతం (1974) 97-75; 4 1/4 శాతం (1970) 97-00, (1972) 97-00; 4 శాతం (1967) 97-00; (1968) 97-00. (1969) 96-50 1971) 96-25

హైదరాబాద్ స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00, (1968) 97-80.

విద్యుచ్ఛక్తి బాండ్లు:- ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/4 శాతం (1970) 92-25; 48/4శాతం(1975) 94-00.

డిబెంచర్లు:- తుంగభద్రా ఇండస్ట్రీస్ 5 1/2 శాతం 900-00.

ప్రిఫరెన్స్ వాటాల జాబితా:-

నిజామ్‌సుగర్ 5 శాతం 18-75 (ఎక్స్ డివిడెండు.

నిజామ్‌సుగర్ 4 శాతం 15-20, (ఎక్స్ డివిడెండు).

సిర్పూర్ పేపర్ 6 శాతం 82-75. సిర్ సిల్క్ 6 శాతం 125-00, వరంగల్ మల్తూర్ 7 శాతం 92-00, వన్నమ్ సిమెంట్స్ 9.3 శాతం 100-00; సూర్యలక్ష్మి కాటన్ 9 శాతం 10-00; వెస్టన్ టెక్ స్టయిల్స్ 9 శాతం 100-00 ఆంధ్రా పాండ్రీ 9.3 శాతం 50-00; తెలంగాణా స్పిన్నింగ్ 9-5 శాతం 5-00.

రైల్వేలు:- ఎస్. ఎస్. రైల్వే 5 శాతం 210-00; 6 శాతం 220-00.

బొంబాయి మార్కెట్

శుక్రవారం, 19-3-1965

వెండి రెడీ	278-50
వుడీవ	91-00
పాదరసం	2400-00
కర్పూరం	31-00
రాగి	805-00
సీసం	440-00
దగదగ	322-00
తుత్తునాగం	460-00

మూసివేగింజలు రెడీ

వేరుసెనగ పెద్దవి	62-50
నిజాం	62-50
కోరమాండల్ రెడ	65-50
అవిసె పెద్దవి	44-25
అవిసె చిన్నవి	43-00
ఆముదాలు పెద్దవి	89-00
ఆముదాలు (సుబ్రామ)	40-00
వేరుసెనగనూనె	90-65
అవిసెనూనె	17-50
ఆముదం (మొగటి)	10-90
ఆముదం (రెండవ)	10-25
కొబ్బరి నూనె	37-75
మిరియాలు	504-00
ఆవంగాలు	6158-00

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గత 16 వ తేదీన హైదరాబాద్‌లో సీనియర్ సర్టిఫైడ్ స్కూలును ప్రారంభించిన దృశ్యం

ప్రధాని శాస్త్రితో నంబూద్రిపాద్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 19 (యు.ఎస్.ఐ.)

కేరళ అతివాద కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. యం. యస్. నంబూద్రిపాద్ నేడు ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి, హోమ్‌మంత్రి శ్రీ టి. ఎల్. వంచాలితో అర్థగంటసేపు జరిపిన చర్చల అనంతరం, కేరళ అసెంబ్లీ ఎన్నికైన అతివాద కమ్యూనిస్టు డిటెన్యూల విడుదల జరిగదని స్పష్టపడింది. తమ వాదాన్ని ప్రధానికి వివరించామనీ, వారు తమ వాదం చెప్పారనీ. ఉభయులు వాదాలు యథాతథంగా ఉన్నాయని సమావేశానంతరం శ్రీ నంబూద్రిపాద్ పత్రికా ప్రతినిధులతో అన్నారు.

శ్రీ నంబూద్రిపాద్, ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్‌కు రేపు సమర్పించనున్న మెమొరాండంలోని అంశాలు ప్రతిపదికగా ప్రధానితో చర్చలుజరిపారు. అయితే మెమొరాండంలోని అంశాలను శ్రీ నంబూద్రిపాద్ వెల్లడించలేదు.

అతివాద కమ్యూనిస్టుల అరెస్టులకు సంబంధించి ప్రభుత్వం తమ విధానాన్ని, కేరళ ఓటర్ల తిరుస్కృతిని పార్టీ మీరుతో వలసిన అగత్యం పర్యవసించిందని తాను ప్రధానికి చెప్పినట్టు శ్రీ నంబూద్రిపాద్ తెలియచేసారు. అతివాద కమ్యూనిస్టుల విడుదల గురించి ప్రభుత్వం నిర్ణయం గైకొనవలసివచ్చిన సందర్భంలో, కేరళ అసెంబ్లీకి ఎన్నికైన డిటెన్యూలు కూడ సభ సమావేశాలకు హాజరుకావడానికి అవకాశం కల్పించాలనికూడా కోరినట్టు ఆయన చెప్పారు. ఈ రెండుకోర్కెలను ప్రధాని హోమ్‌మంత్రి ఆమోదించలేదని ఆయన సూచనగా తెలిపారు.

ప్రధానితో సమావేశానికి పూర్వం శ్రీ నంబూద్రిపాద్ పార్లమెంటుభవనం సెంట్రల్ హాలులో వివిధపార్టీల నాయకులతో సంప్రతింపులు జరిపారు.

కేంద్రానికి కేరళ గవర్నర్ నివేదిక

కేరళలో మంత్రివర్గ నిర్మాణావశాలపై అసెంబ్లీలోని వివిధ పార్టీల నాయకులతో తమ జరిపిన సంప్రతింపులపై కేరళ గవర్నర్ శ్రీ వి. వి. గిరి ఉపరాష్ట్రపతికి నివేదికను పంపారు.

ఈ నివేదిక నేటి సాయంత్రంలోగానట్టు భావిస్తున్నారు.

గవర్నర్ నివేదికలోని అంశాలు అధికారికంగా తెలియరాలేదుకాని ప్రస్తుత పరిస్థితులలో సుస్థిర మంత్రివర్గ నిర్మాణానికి అవకాశంలేదన్నఅభిప్రాయాన్ని గవర్నర్ ధ్రువపరచి ఉంటారని భావిస్తున్నారు.

శ్రీ నంబూద్రిపాద్‌తో ప్రధాని హోమ్‌మంత్రి జరిపిన చర్చలు నేడు ఉన్నత స్థాయి సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్టు తెలుస్తున్నది.

కేరళ అసెంబ్లీకి ఎన్నికైన అతివాద కమ్యూనిస్టు డిటెన్యూలనువిడుదలచేయరాదన్న వెనకటి నిర్ణయాన్ని మార్చరాదని తీర్మానించినట్టు తెలుస్తున్నది.

రాష్ట్రపతి పాలనకొనసాగించరాదని పార్లమెంటులో సూచన

కేరళ రాష్ట్రబడ్జెట్ పై నేడు లోక్‌సభలో అసంపూర్తిగా సాగిన చర్చలో కేరళలో రాష్ట్రపతి పాలనను కొనసాగించరాదని స్వతంత్ర పార్టీ వాయకుడు ఆచార్యరంగా, మితవాదకమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇ. కె. వారియర్ చెప్పారు.

'దేశ రక్షణకు సైనిక బలంతో పాటు ఐక్యత కూడా అవసరం'

తేజ్‌పూర్ సభలో కామరాజ్ ఉద్బోధ

తేజ్‌పూర్, మార్చి 19 (ఎ. టి. వి)

దేశ సమైక్యత, భద్రతలకే గాక దేశపురోగతికి కూడా ఐక్యత అవ్యంజాతి రక్షయమని శ్రీ కామరాజ్ సెలవిచ్చారు.

శ్రీ కామరాజ్ ఇక్కడ గౌరవార్థం నిర్మించిన ఇక్కడ ఏర్పాటయిన ఒక సభలో ప్రసంగిస్తూ పై విధంగా అన్నారు.

తైనా దాడి ప్రమాదం దృష్ట్యా ఐక్యత అవసరం ఇమడుకుంటిందని అశేష జాగ్రాలు సర్వ సిద్ధులకు ఏర్పి సాధించిన స్వాతంత్ర్యాన్ని పరిరక్షణకు సైన్యం మాత్రమే చాలదనీ ఐక్యత కూడా అంతే అవసరమని ఆయన అన్నారు.

నగరానికి ఛేబర్ రాక

హైదరాబాద్, మార్చి 19

శ్రీ యు. యస్. ఛేబర్ ఈ నెల 23వ తేదీన గాంధీభవనంలో జరుగనున్న నిర్మాణ కార్యక్రమాల సమావేశంలో ప్రసంగిస్తారు. శ్రీ ఛేబర్ నగరానికి రేపు వస్తారు.

సంక్షేమ పథకాలను ప్రభుత్వమే నిర్వహించాలి

అసెంబ్లీలో శ్రీ గౌతులచ్చన్న అభ్యర్థన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19

సాంఘిక సంక్షేమ పథకాలను పంచాయతీసమితులు, జిలా పరిషత్తులు సమర్థవంతంగా నిర్వహించడం లేదు కాబట్టి వాటిని అమలుపరచే బాధ్యతను ప్రభుత్వమే స్వయంగా నిర్వహించాలని నేడు అసెంబ్లీలో స్వతంత్రపక్షం నాయకుడు శ్రీ గౌతు లచ్చన్న కోరారు.

షెడ్యూల్డు తరగతులు షెడ్యూల్డు జాతుల సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన పద్దులపై సాధారణ చర్చలో శ్రీ లచ్చన్న ప్రసంగిస్తూ సాంఘిక సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్న పద్ధతి లోపభూయిష్టంగా ఉందని అన్నాడు. నివేశన స్థలాల కేటాయింపు విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు మంజూరు మొదలైన విషయాలలో హరిజనులు అనేక ఇబ్బందులకు గురౌతున్నారని ఆయన అన్నాడు

హరిజనుల సమస్యలపట్ల శ్రద్ధవహించడం లేదని విమర్శ

శ్రీ యస్. వెంకయ్య (కమ్యూ) చర్చను ప్రారంభిస్తూ, హరిజనుల సమస్యల పట్ల ప్రభుత్వం శ్రద్ధ వహించడం లేదని విమర్శించారు. సాంఘిక సంక్షేమ కార్యకలాపాలను పంచాయతీరాజ్ సంస్థలకు బదిలీచేయడంలో పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైనదనీ హరిజనుల సమస్యలను పరిశీలించిన వివిధ సంఘాల సిఫార్సులను ప్రభుత్వం అమలుపరచి ఉన్నపక్షంలో ఇప్పుడు ఈ విమర్శలకు ఆస్కారం ఉండేదికాదని శ్రీ వెంకయ్య అన్నారు. సాంఘిక సంక్షేమ శాఖను "సాంఘిక సంక్షోభశాఖ"గాఆయనవర్ణించారు.

హరిజన విద్యార్థులకుభోజనసౌకర్యం కల్పించడానికి 20 లక్షలు కేటాయించాలని శ్రీ వెంకయ్య కోరారు.

మంత్రివర్గంలో మరోహరిజనునికి స్థానం ఇవ్వాలని అభ్యర్థన

సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి టి.ఎన్. సదాలక్ష్మినిన్యాయివెట్ వోదా కలిగిన మంత్రిగా చేయాలని శ్రీ పి. గున్నయ్య (కాం) ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేసారు. శ్రీ కాకుళం లేక అనంతపూర్ లేక కడప జిల్లాకు చెందిన హరిజన వర్గానికి మంత్రివర్గంలో స్థానం కల్పించాలని ఆయన కోరారు.

హరిజనుల ఇబ్బందులను నివారించని పక్షంలో ఈమారు ఎన్నికలలో కాంగ్రెసుకు చిక్కులు తప్పడగలవని శ్రీ గున్నయ్య హెచ్చరించారు. హరిజనుల నివేశన స్థలాల సమస్య బ్రహ్మరాక్షసి వలె ప్రభుత్వాన్ని పీడిస్తున్నదనిచెబుతూ ఈసమస్యను త్వరగా పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వోద్యోగాలలో హరిజనులకు ఇతోధిక ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆయన సూచించారు.

హరిజనులు ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి మరొక కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వి. రామారావు కూడా ప్రసంగించారు,

వ్యవసాయం, విద్య,సాంఘికసంక్షేమ రంగాలలో హరిజనుల ప్రయోజనాల పరిరక్షణకుగాను ప్రత్యేకంగాఒకబోర్డును నెలకొల్పాలని ఆయన కోరారు. హరిజనుల ఆర్థిక - సాంఘిక పరిస్థితులపై శాస్త్రీయమైన పద్ధతిలో పర్యేక్షణపాలని సూచించారు.

సాంఘికసంక్షేమకార్యక్రమాలకొరకు మూడవ ప్రణాళికలో 40కోట్లు కేటాయించినప్పటికీ ఈ నిధులను సక్రమంగా ఉపయోగించడంలో వైఫల్యం వల్ల హరిజనుల స్థితిగతులలో చెప్పుకోదగిన మార్పులేదని శ్రీ రామారావుఅన్నారు

ఆర్థికవ్యవస్థలో మార్పుల ఆవశ్యకత

ఆర్థిక వ్యవస్థలో ప్రధానమైన మార్పులురానిదే, పేదలు సాంఘికంగా వెనుకబడిన ఇతర వర్గాల ప్రయోజనాలకు రక్షణ ఉండదని శ్రీ పి. శ్యామసుందరరావు (కమ్యూ)చెప్పారు.

పంచవర్ష ప్రణాళికలక్రింద అభివృద్ధి సాధించినప్పటికీ, హరిజనోద్ధరణకు సంబంధించిమాత్రం ఏవిధమైన అభివృద్ధి లేదని శ్రీమతి రుక్మిణి దేవి (కాం) అన్నారు. విద్యాసౌకర్యాల మంజూరుకొరకు ఆచార్యానికి సంబంధించిన సర్టిఫికేట్లు సమర్పించాలన్న నిబంధనను తొలగించాలని ఆమె సూచించారు. హరిజన విద్యార్థులకొరకు నగరంలో ప్రత్యేకంగా ఒక హాస్టల్ నెలకొల్పాలని కోరారు.

ఐదుకోట్ల రూపాయలు ఖర్చు చేయడానికి ప్రభుత్వం అంగీకరించే పక్షంలో హరిజనులకు నివేశనస్థలాల మంజూరు మంచినీటివసతి వంటి పథకాల సమన్వయం సాధ్యమవుతుందని శ్రీ కె. రామచంద్రారెడ్డి (కమ్యూ) చెప్పారు.

"అంధ్రప్రదేశ్‌లో జాతిసౌహార్దత చరిత్ర"ను సంబంధించి ప్రచురించదలచిన గ్రంథంలో స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న అందరు ఆంధ్రుల పేర్లను విధిగా చేర్చాలని శ్రీ వావిలాలగోపాలకృష్ణయ్య (ఇండి) కోరారు

హరిజనుల సంక్షేమకార్యక్రమాలకు ఎక్కువ సొమ్ము కేటాయించాలని చెబుతూ హరిజనులకు భూములు నివేశన స్థలాలు నిరాకరించడం జరుగుతున్నదని శ్రీ గోపాల కృష్ణయ్య అన్నారు.

గణాంక వివరాల సేకరణలో అనుసరిస్తున్నపద్ధతులను ఆయనవిమర్శించారు. పశ్చిమ ప్రాంతాలలోని గిరిజనులకు వైద్య సౌకర్యాలు కల్పించాలని శ్రీ డి సూరిదొర (కాం) కోరారు.

ఇంజర్ల పంపిణీకి సంబంధించి హరిజనుల కోర్కెలను పాన భూతితో పరిశీలించాలని శ్రీ టి. కాలకృష్ణయ్య సూచించారు.

ఇంజరు భూములను హరిజనులకు కేటాయించాలని శ్రీ గంగిరెడ్డి (కాం) చెప్పారు.

కొత్తగా నెలకొల్పిన అన్ని హాస్టళ్ళను ప్రభుత్వం గుర్తించాలని శ్రీ కె. శాంతయ్య (కాం) చెప్పారు,

సాంఘిక విద్యారంగాలలో వెనుకబడినతనం ప్రాతిపదికగా విద్యాసౌకర్యాలు మంజూరు చేయాలని శ్రీ టి. కె ఆర్. శర్మ (ఎస్. ఎస్. పి) చెప్పారు.

ప్రతి గింజల పిండి తయారీకి ఫ్యాక్టరీ

మార్చి 20 న నగరంలో ప్రారంభోత్సవం

హైదరాబాద్, మార్చి 19

హైదరాబాదులోని ప్రాంతీయ పరిశోధనా కేంద్రం శాలాకు హెచ్చు మాంసకృత్తులుగల వర్తిగింజల పిండి ఉత్పత్తి యంత్రాగారానికి కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ సుశీలా నయ్యర్ మార్చి 20 వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారు. శాకాహారులు తీసుకునే ఆహారంలో మాంసకృత్తులు కొరతను నివారించడానికి ఈ పిండి పుష్కలంగా వినియోగపడుతుంది ఈ పరిశోధనా కేంద్రం ఉత్పత్తిచేసే ఈ పిండినిప్రైవేటు అన్న వాణిజ్య రూపంతో దేశంలోని మందుల తయారీ సంస్థలకు మానవ కృత్తులు హెచ్చుగాగల వర్తిత్వేక ఆహారాలను తయారుచేయడానికి వస్తే చేస్తారు ఈ పిండి తయారీ విధానాన్ని పైపరిశోధనాకేంద్రం రూపొందించింది

కాకినాడలో ప్రదర్శన

హైదరాబాదు, మార్చి 19

రేడియో, సమాచార మంత్రిత్వశాఖ శాఖలకు హైదరాబాదులోని జేతవనం ప్రదర్శన కార్యాలయంచేపడిన కృషి పరిణామాల క్రింద అమలు జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గురించే ప్రదర్శన ఒకటి కాకినాడలో మార్కెట్ యార్డు మందిరంలో 1965 మార్చి 27 నుంచి ఏప్రిల్ 3వ తేదీ వరకు ఏర్పాటుచేస్తున్నది. ఈ ప్రదర్శనకు ప్రవేశ రుసుము లేదు. ఈ ఎనిమిది రోజులూ రోజూ సాయంత్రం 4 గంటలనుంచి 8 గంటల మధ్య సందర్శించవచ్చును. ప్రతి రోజూ సాయంత్రం పూట ప్రదర్శన ఆవరణలో చలనచిత్ర ప్రదర్శనలుకూడా ఏర్పాటు చేస్తారు.

సైనికుడు రాష్ట్రమణనుఎదుర్కొడానికి యావద్భారత జాతి ఎలా సంసిద్ధమైంది ప్రస్తుత విపత్కర పరిస్థితిలో ప్రణాళిక ద్వారా ఆర్థికవ్యవస్థ పటిష్ఠవంతంచేయ్యడానికి ఎలా కృషిజరుగుతున్నదీ వివరించే పటురశాల ఫోటోలు, పటాలు మొదలైనవి ఇందులో ప్రదర్శిస్తారు.

అమెరికాకు సుబాంద్రియో క్షమాపణ

రాయబార కార్యాలయానికి విద్యుచ్ఛక్తి సరఫరాకు హామీ

వాషింగ్టన్ మార్చి 19 (యు. ఎస్. ఐ-డి. పి ఎ)

జకార్తాలోని అమెరికా రాయబార కార్యాలయాలకు విద్యుచ్ఛక్తి గ్యాస్ సరఫరాలు నిలిపివేసి వందుకు ఇండోనేషియా విదేశాంగ మంత్రి డాక్టర్ సుబాంద్రియో అమెరికా ప్రభుత్వానికి క్షమాపణ చెప్పుకున్నారు. సరఫరాలు పునరుద్ధరించడం జరుగగలవని ఆయన హామీ ఇచ్చారు.

సెంట్రల్ రైల్వే ప్రకటన

గుల్బర్గాలో జరిగే హజరత్ ఖాజా బందే నవాజ్ ఉర్సుకు హాజరయే యాత్రికుల కొరకు స్పెషల్ ట్రైన్ 21 3-1965 రాత్రి 9-00 గంటలకు గుల్బర్గాలో బయలుదేరుతుందని, ఇంతకుముందు ప్రకటించిన ప్రకారం 20-3-1965 కాదని ఇందు మూలమున తెలియపరచడమైనది.

ప్రకటన

స్టెనో టైపిస్టులుగా తాత్కాలిక నియామకం

1. స్టెనో టైపిస్టులుగా కాల్కాలిక ఖాళీలలో రు. 80-150 జీతం స్కేలులో నియమించడానికి దరఖాస్తులు కోరబడుచున్నవి
2. దరఖాస్తుదారులు ఈ క్రింది అర్హతలు కలిగి ఉండాలి:

(అ) వయస్సు : 19-25 సంవత్సరాల మధ్య ఉండాలి.

(ఆ) కనీస విద్యార్హతలు: (1) హెచ్. ఎస్ సి లేక అందుకు సమానమైన పరీక్షలో ఉత్తీర్ణత (హెచ్.ఎస్.సి. పరీక్షలో కంపార్టుమెంటు పద్ధతిలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు జనరల్ పర్పస్ కోర్సులో నిర్ణయించిన విధంగా మార్కులు వచ్చి ఉండాలి. ఎస్.ఎస్.ఎల్.సి పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులు కాలేజీ కోర్సులకు హాజరు కావడానికి అర్హత కలిగి ఉండాలి) (2) షార్ట్‌హాండ్, టైప్ రైటింగ్ పరీక్షలలో హయ్యర్ గ్రేడ్‌లో ఉత్తీర్ణత (ప్రభుత్వం నిర్వహించిన పరీక్షలో)

(ఇ) దృఢమైన ఆరోగ్యం కలిగిఉండాలి. ప్రభుత్వోద్యోగాలకు పనికిరాకుండా చేసే ఎట్టిరోగం (లోపం) కలిగిఉండరాదు.

(ఈ) ఎలిజిబిలిటీ సర్టిఫికేట్ సమర్పార్థుడ్ చేయాలి. ప్రతి దరఖాస్తుతోపాటు ఈ క్రింద ఉదహరించిన వర్గానికి అటెస్టెడ్ కాపీలు (ప్రతులు) జత చేసి పంపించాలి:

1) హెచ్. ఎస్. సి. సర్టిఫికేట్
2) ఎలిజిబిలిటీ సర్టిఫికేట్
3) రెవిన్యూ అధికారి జారీచేసిన కమ్యూనిటీ సర్టిఫికేట్ షెడ్యూలు కులాలకు, షెడ్యూలు తరగతులకు చెందిన అభ్యర్థులకు మాత్రమే)
4) షార్ట్‌హాండ్ మరియు టైప్ రైటింగ్ సర్టిఫికేట్లు.

జాగ్రత్తతోటలో ఈ ప్రకటన వెలువడిన 7 రోజుల లోపుగా దరఖాస్తులు ఈ కార్యాలయానికి చేరాలి.

(సం)ఫర్ కమిషనర్ ఆఫ్ పోలీస్
హైదరాబాద్—(2)

ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ల రిక్రూట్‌మెంట్

భారత వైమానికదళంలో ఎడ్యుకేషన్ ఇన్‌స్ట్రక్టర్ల రిక్రూట్‌మెంటు 1965 మార్చి 26వ తేదీన ఉదయం 8 గంటలకు, ఎయిర్ ఫోర్స్ రిక్రూటింగ్ ఆఫీస్ నం-1 ట్రాన్స్‌పోర్టు ట్రైనింగ్ వింగ్, ఎయిర్ ఫోర్స్ స్టేషన్, బేగంపేట సికింద్రాబాద్—11 వద్ద జరుగుతుంది.

విద్యార్థులతులు: గుర్తింపబడిన విద్యాసంస్థలో కనీసం 9 నెలలు బోధనానుభవం గల గ్రాడ్యుయేట్లు

వయస్సు:- 21 నుండి 25 సంవత్సరాలు. బి.టి. ఆనర్స్, మాస్టర్స్ డిగ్రీలు కలవారి విషయంలో 28 సంవత్సరాల వరకు వడలించబడుతుంది. 1965 మే 15వ తేదీకి వయోపరిమితిని దాటిన అభ్యర్థులు పరీక్షకు హాజరుకావడానికి అర్హులుకారు.

అభ్యర్థులు, పైన ఉదహరించిన పథకంలో, అదే తేదీన ఉదయం 8 గంటలకు జనరల్ నాలెడ్జి, మాథమెటిక్స్ లలో వ్రాతపూర్వకమైనపరీక్షకుకూర్చొవాలి. విద్యార్హతలకు, బోధనానుభవానికి, వయస్సుకు సంబంధించినవరిజనల్ సర్టిఫికేట్ ను తీసుకురావాలి. ఫొటోలెన్ పెన్. లెక్కల ఇన్సుర్మెంట్స్ బాక్స్ మొదలైన వ్రాత సామగ్రిని కూడా అభ్యర్థులే తెచ్చుకోవాలి. పైనల్‌గా సెలెక్ట్ చేయబడిన అభ్యర్థులను "ఎయిర్ క్రాఫ్ట్‌మెన్ క్లాస్ 2, గ్రూప్ 3"గా

6 వ సంయుక్త వారం!

డి.వి.యస్.ప్రొడక్షన్స్
మంగమ్మ శపథం
సంగీతం: టి.వి.రాజు
దర్శకత్వం: బి.విఠలాచార్య
ఉషా రిలీజ్

దర్శకత్వం: బి. విఠలాచార్య — సంగీతం: టి. వి. రాజు

శ్రీ ఎన్. టి. రామారావు, జమున, ఎల్. విజయలక్ష్మి, రేలంగి, గిరిజ, రాజబాబు, రాజశ్రీ

బసంత్ హైదరాబాద్ — నటరాజ్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు 2-30, 6-00 9-30
పై తరగతులకు ఆటలనమయాలలో
కౌంటరు థియేటర్లలోను అడ్వాన్సు బుకింగ్

రాజరాజేశ్వరి పరంగల్ — మోహన్ నిజామాబాద్
వెంకటలక్ష్మి ఖమ్మం — నరసింహా నాగార్జునసాగర్
— ఉపాఫిలిమ్స్ రిలీజ్ —

వీధుల గలీజు కేసుల విచారణకు మొబైల్ మేజిస్ట్రేట్ల నియామకం

నగర కార్పొరేషన్ హెల్త్ కమిటీ నిర్ణయం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19

కాలిబాటలు (ఫుట్ పాత్‌లు) తదితర పబ్లిక్ స్థలాలను గలీజుచేయు వారిని శిక్షించడానికై మొబైల్ మేజిస్ట్రేట్లను నియమించడానికి హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ లైసెన్సు కమిటి ఏకగ్రీవ నిర్ణయం గైకొన్నది. నేడు జరిగిన నగర కార్పొరేషన్ హెల్త్ లైసెన్సు కమిటి సమావేశంలో కాంగ్రెస్ పార్టి సభ్యుడు షయ్యద్ రహమత్ అలి ఈ అంశంపై ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

జంటనగరాలలోని రోడు ఫుట్ పాత్ ఆక్రమణల వెరుగుదలను అదుపుచేయడానికై ప్రత్యేక సిబ్బందిని నియమించడానికి నిశ్చయిస్తూ కమిటి సమావేశం మరొక తీర్మానం చేసింది.

నేడే చూడండి
బొబ్బిలి యుద్ధం
కళాగణం: ఎన్. టి. రామారావు, భానుమతి, జమున, ఎస్.వి. రంగారావు
జగత్ టాకీస్-సైదాబాద్
2-45, 6-15, 9-30 గంటలకు

24వ సంయుక్త వారం!
ఎన్ ఎస్ ఎల్ వారి
రామదాసు
రీగల్ - హైదరాబాద్
1-30, 6-00, 9-30 గంటలకు.

శ్రీ వాణీ ఫిలింస్
నాదీ ఆడజన్మే
కళాగణం: ఎన్.టి. రామారావు, సావిత్రి, జమున
దర్శకత్వం:- S.V. రంగారావు B.Sc., సంగీతం:- ఆర్.సుదర్శనం
రాహత్ మహల్-ముషీరాబాద్
రోజూ:- 2-30 6-00 9-30 గంటలకు
ఇంకా: సుందర్-ఖమ్మం నాగేశ్వర్-కొత్తగూడెం
— మూవీస్ ప్రైవేట్ లిమిటెడ్ రిలీజ్ —

6 రోజుల కోసం మాత్రమే
రాజశ్రీ ప్రొడక్షన్స్
గుడిగంటలు
నిర్మాత: సుందర్ లాల్ నహతా-దూడీ — సంగీతం: ఘంటసాల
కళాగణం ఎన్. టి. రామారావు కృష్ణకుమారి, జగ్గయ్య, రేలంగి, నాగయ్య, రమణారెడ్డి, గిరిజ, శాంతి.
అలంకార్ సికింద్రాబాద్
రోజూ:- 2-45, 6-00, 9-30

నేడే చూడండి
రాజ్యదర్శకత్వం
నర్తనశాల
మహాభారతంలోని విరాటపర్వం
కళా: యన్.టి. రామారావు సావిత్రి, యస్.వి. రంగారావు రేలంగి, యల్ విజయలక్ష్మి.
దర్శకత్వం: కె. కామేశ్వరరావు, బి.ఎ.,
సీతా-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు. 2-30, 6-00, 9-30
— నవయుగ —

నేడే చూడండి! రోజూ 3 ఆటలు!!
అశోక్ మూవీస్.....
సుమంగళి
దర్శకత్వం- ఆదుర్తి
హైదరాబాద్- దీపక్ లో

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors at the Deccan Chronicle Press 36 Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Sastry.

రాష్ట్ర సమాచార కేంద్రం నిర్వహించిన అభ్యాసచిత్రరచన పోటీలలో విజేతలకు గత 16 వ తేదీన మంత్రి శ్రీ అప్పారావు బహుమతులు ప్రదానం చేసిన దృశ్యం.

ప్రభుత్వ సిబ్బందికి ట్రిబ్యునల్ నియామకం

అభ్యర్థన త్రోసివేత

అసెంబ్లీలో ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19

ప్రభుత్వసిబ్బంది వ్యవహారాల విచారణ ప్రత్యేక న్యాయస్థానాలేర్పాటు చేయకూడదన్న ప్రభుత్వ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలన్న ప్రతిపక్ష అభ్యర్థనను ముఖ్యమంత్రి త్రోసివుచ్చారు

ఇట్టి న్యాయస్థానాలేర్పాటు చేయడంవల్ల ప్రభుత్వ పరిపాలనలో క్రమశిక్షణ దెబ్బతినటమేగాక పోటీ యంత్రాంగాన్నొకదానిని సృష్టించినట్టు కాగలదని ముఖ్యమంత్రి అన్నారు.

ఉద్యోగుల కష్టనిష్ఠురాల పరిశీలనకు రాజ్యాంగంలోను ప్రభుత్వ చట్టాలలోను అవకాశాలు ఉన్నాయని ఆయన అన్నారు.

ఇట్టి న్యాయస్థానం ఏర్పాటు అవసరమని రెవెన్యూబోర్డు సభ్యుడు శ్రీ కె. యం. ఉన్నికృష్ణ అధ్యక్షతన ఏర్పాటు చేయబడిన పరిపాలనాసంస్కరణసంఘం సూచించిన విషయం నిజమేనని ముఖ్యమంత్రి అంగీకరించారు. అయితే ఆ సూచన సంఘం ఏకగ్రీవంగా చేసిందికాదని, ఒక సభ్యుడు భిన్నాభిప్రాయాన్ని నమోదు చేసారని ఆయన తెలిపారు.

అధికారులు శాసన సభ్యుల వద్దకు వెళ్ళరాదని ఆంక్షలు విధించారు. కాబట్టి ఇట్టి న్యాయ స్థానాల ఏర్పాటు వారిసాధక బాధకాలను నివారించుకోడానికి తోడ్పడగలదని శ్రీ కె. నాగిరెడ్డి విశ్వాసం అన్నారు.

న్యాయస్థానం ఏర్పాటు జరిగినప్పటికీ మళ్ళీ అప్పీలుకు అవకాశం ఉండవలసి వస్తుంది. ఇంక దానికొక అంతమంటూ ఉండదని ఆయన అన్నారు. క్రిందిఅధికారుల నిర్ణయాలపై అప్పీళ్ళను ఉన్నతాధికారులు ఎప్పుడైనా వినవచ్చునని అందుకు స్పష్టమైన పద్ధతే నిర్వచించబడి ఉందని ఆయన అన్నారు. అటువంటప్పుడు వేరుగా ప్రత్యేకన్యాయస్థానాన్ని ఏర్పాటుచేసే పోటీ యంత్రాన్నేసృష్టించినట్టే కాగలదని, అదేగాక క్రమశిక్షణకు భంగం వాటిల్లగలదని ముఖ్యమంత్రి తన స్థిరాభిప్రాయాన్ని ప్రకటించారు.

శ్రీ టి. కె. ఆర్. శర్మ:- ఇటీవలనియమించిన పరిపాలనా సంస్కరణల సంఘం ఈ విషయాన్ని పరిశీలించవచ్చునా?

ముఖ్యమంత్రి:- పరిశీలించవచ్చును.

శ్రీ సి. జాలిరెడ్డి:- ఉద్యోగ కష్టనిష్ఠురాలనుగురించి జాయింట్ స్టాఫ్ కౌన్సిళ్ళు విచారించవచ్చు. జాయింట్ స్టాఫ్ కౌన్సిళ్ళు అనేక మంది ఉద్యోగుల కష్టనిష్ఠురాలనుగురించి విచారించి సిఫార్సులు చేసింది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు:- న్యాయస్థానాన్ని ఏర్పాటు చేసినప్పటికీ కూడా అప్పీళ్ళకు అవకాశం ఉండవలసి వస్తుందని, దానికిఅంతంఉండదని ముఖ్యమంత్రిఅన్నారు.

దేశ ఆర్థికాభివృద్ధికి భంగకరమైన నేరాలు

శిక్షాస్మృతిని సవరించడంపై సూచనలకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 19

అవినీతి నిర్మూలనపై ప్రభుత్వం నియమించిన సంఘం నివేదికలో (సంతానం సంఘం) వచ్చిన సిఫార్సులకు అనుగుణంగా సంఘ సంక్షేమానికి, దేశ ఆర్థికాభివృద్ధికి భంగకరమైన కొన్ని నేరాలు శిక్షార్హంగా పరిగణించడానికి సంబంధించిన కొన్ని నిబంధనలు భారత శిక్షాస్మృతిలో చేర్చే విషయం పరిశీలించవలసిందిగా న్యాయశాస్త్ర వ్యవహారాల సంఘాన్ని కోరడం జరిగింది

ఆ నేరాలు ఇవి:

1. దేశ ఆర్థికాభివృద్ధికి ఆటంకం కలిగించి, ఆర్థిక వ్యవసకు భంగకరంగా పరిణమించగలవని భావింపబడే నేరాలు

2. చట్టరీత్యా ప్రభుత్వం విధించిన పన్నుల ఎగవేత.

3. ప్రభుత్వోద్యోగులు కాంట్రాక్టులు ఇవ్వడంలోనూ ప్రభుత్వ ఆస్తుల విషయంలో పరిష్కారం సాధించడంలోనూ, లైసెన్సులు, పర్మిట్లు మొదలైనవి జారీ చేయడంలోనూ అధికార దుర్వినియోగం.

4. ప్రయివేటు వ్యక్తులు, పారిశ్రామిక, వాణిజ్య సంస్థలు ప్రభుత్వ అధికార వర్గాలలో కుదురుకొన్న కాంట్రాక్టులలో పేర్కొన్న నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగాలేని పరుకులు సరఫరా చెయ్యడం.

5. అన్యాయంగా అధిక లాభాలు ఆర్జించడం, వల్లబజారు వ్యాపారం అక్రమంగా పరుకులు నిలువ చెయ్యడం.

6. అపార భావ్యాలు, ఔషధాల కల్తీ.

7. ప్రభుత్వ ఆస్తులు నిధుల అపహరణ దుర్వినియోగం

8. లైసెన్సులు పర్మిట్లు మొదలైనవాటి పక్షపాతంతో అక్రమవ్యాపారం.

ప్రయివేటు వ్యక్తులు, సంస్థలు ఇందుకు సంబంధించిన తమ సూచనలు ఏప్రిల్ 15వ తేదీలోగా (న్యాయశాస్త్ర వ్యవహారాల సంఘ సంయుక్త కార్యదర్శికి న్యాయశాస్త్ర వ్యవహారాల సంఘ సంయుక్త కార్యదర్శి (డాక్టర్ మన్. 5 పార్క్ రోడ్, న్యూఢిల్లీ 3 అన్న చిరునామాకు) అందచేయవచ్చు.

అచిరకాలంలో చంద్రమండల యాత్రి

(1వ పేజీ తరువాయి)

చేరడమేనని, అచిర భవిష్యత్తులో ఇది సాధ్యమని భావిస్తున్నామని ఒక శాస్త్రజ్ఞుడు అన్నారు.

లియోనోవ్ నౌకనుండి బైటకు వచ్చినప్పుడు ఆయన ధరించిన సూటు, కట్టుకున్న కాడు ఉష్ణ నిరోధకంగా ఉండేటట్టు ప్రత్యేక రసాయనాలతో తయారైనవని ఒక శాస్త్రజ్ఞుడు తెలియజేసారు.

వోస్కాడ్-2 ప్రయోగంలో అనేక కొత్త పరిశోధనలు ఉన్నట్టు నౌకను నిర్మించిన శాస్త్రవేత్త చెప్పారని టాస్ వార్తా సంస్థ వివరించింది. ముఖ్య శాస్త్రవేత్త పేరును టాస్ వెల్లడించలేదు.

మూడేళ్ళపై పదకొండు నెలల క్రితం అంటే 1961 ఏప్రిల్ 12వ తేదీ నాడు మేజర్ యూరీగగారిన్ రోదసీనౌకలో ఒక సారి భూప్రదక్షిణంచేసి రావడంతో ప్రారంభమైన మానవుని రోదసీ విజయయాత్రలో నిన్న రష్యా ప్రయోగించిన వోస్కాడ్-2 మరో మైలురాయిగా నిలచిపోతుంది.

ఇంతవరకు పన్నెండుగురు పురుషులు. ఒక మహిళ రోదసీ యాత్రికులైనారు. వీరిలో తొమ్మిది మంది రష్యనులు, నలుగురు అమెరికన్లు.

మేజర్ గగారిన్ తర్వాత 1962 ఫిబ్రవరి 20 వ తేదీ నాడు అమెరికన్ రోదసీ యాత్రికుడు జాన్ గ్లెన్ మూడు సార్లు భూమిచుట్టూ పరిభ్రమించారు. 1963 జూన్‌లో కర్నల్ బైకోవ్‌స్కీ, తొలి రోదసీమహిళ వాలెంతినా తెరష్కోవా ఒకేసారి రెండు వేర్వేరు రోదసీ నౌకలలో రోదసీ విహారం చేశారు.

కర్నల్ బైకోవ్‌స్కీ 81 పార్లు వాలెంతినా 48 పార్లు భూమి చుట్టూ తిరిగారు

గత సంవత్సరం అక్టోబరులో రష్యా మరోపారి మొదటస్థానాన్ని ఆక్రమించినది. ఒక నౌకలో ముగ్గురు రోదసీ యాత్రికులను కక్ష్యలో ప్రవేశపెట్టినది. వీరు 16పార్లు భూమిచుట్టూ ప్రదక్షిణం చేశారు.

విస్తృత ప్రయోగ [illegible] రోదసీ నౌక వోస్కాడ్-2 లోని ఇద్దరు రోదసీ యాత్రికులు కూడా క్షాత్రి జాగానిద్ర పోయారని ఉదయం ఉపాహారం పుచ్చుకున్నారని ఇప్పుడు కులాసాగా ఉన్నారని టాస్ వార్తాసంస్థ తెలుపుతున్నది.

వారు క్షాత్రిపూట నిర్వహించగానికి నిర్ణయించిన కార్యక్రమాలన్ని యథావిధిగా నిర్వహించారని టాస్ తెలిపినది.

క్షాత్రి రోదసియాత్రికులిద్దరు నరుపల ప్రవర్తన ఎగిరిపోయారని జారిఉన్నారనే నిర్వాపాలు, అవి మామూలుగా ఉన్నాయని టాస్ తెలిపినది.

మహిళా కాంగ్రెస్ కార్యకర్తలకు తిమ్మారెడ్డి ఉద్బోధ

(1వ పేజీతరువాయి)

నగర కాంగ్రెస్ కమిటీలో మహిళా విభాగానికి ప్రారంభోత్సవం జరుపుతూ పార్టి నిత్య క్రియాశీలంచేయడంలో మహిళలు నిర్వహించగల పాత్రను కాంగ్రెసువారు ముఖ్యంగా నాయకులుగుర్తించడం లేదని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు

కాంగ్రెస్ మహిళా విభాగం నాయకత్వం చేపట్టిన వారు మహిళా సంక్షేమానికి సంబంధించిన వివిధ కార్యక్రమాలు, ముఖ్యంగా సాంఘికంగా అట్టడుగున పడిఉన్నవారు, ఆశ్రయాలు కోల్పోయిన అనాథల శ్రేయస్సుకోసం పాటుపడాలని శ్రీ తిమ్మారెడ్డి ఉద్బోధించారు.

మహిళలలో ఉత్తమ సాహిత్యసృష్టి ప్రచారం చరఖాను వ్యాప్తిలోకితీసుకురావడం ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు, హాస్టళ్లు ఏర్పాటు చేయడం, చేతివృత్తులు కళల శిక్షణ కేంద్రాలు నిర్వహించడం మహిళా కార్యకర్తలుచేపట్టదగు కార్యక్రమాలని ఆయన సూచించారు.

మహిళా కాంగ్రెస్ విభాగాలకు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి సంపూర్ణ సహాయ సహకారాలు ఉండగలవని ఆయన హామీ ఇచ్చారు.

నగర కాంగ్రెస్ కమిటీ మహిళా విభాగం కన్వీనరు, కాంగ్రెస్ కార్పొరేటరు శ్రీమతి కుముద్ బాయి కొమెడట పి సి సి అధ్యక్షునికి, ఇతరులకు స్వాగతం చెప్పారు.

శాసనసభ్యురాలు, ప్రదేశ్ కాంగ్రెస్ మహిళా విభాగం కన్వీనరు, శ్రీమతి శాంతాబాయితల్ పటేల్ కూడా ప్రసంగించారు. మంత్రి శ్రీమతి టి. ఎస్. పద్మజాలక్ష్మి మాట్లాడుతూ, మహిళలలో రాజకీయ చైతన్యం కలిగించవలసిన అవసరమెంతైనా ఉందన్నారు. అందుకు కాంగ్రెస్ మహిళా విభాగం తోడ్పడగలదని ఆమె తన ఆశాభావాన్ని ప్రకటించారు.

మహిళా సేవాకార్యక్రమాలు నిర్వహించే స్వచ్ఛంద సంస్థలకు గ్రాంటు మంజూరుచేయడానికి ప్రభుత్వం కేటాయించిన గ్రాంటు మంజూరుచేసినదని మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు సేవాకార్యక్రమాలకు ఈ నిధులను ఉపయోగించుకోవచ్చునని మంత్రి పద్మజాలక్ష్మి మాటాడారు.

మహిళలు అబలలు కాంట్రి గడప దాటి బయట అడుగుపెట్టకూడదన్న వాదనను ఆమె ఖండించారు. అన్ని రంగాలలోను మహిళలు ముందుకు వచ్చి కార్యదక్షతనుస్వీకరించాలని ఆమె ఉద్బోధించారు.

మహిళా విభాగానికి, సేవా దళ విభాగానికి నగర కాంగ్రెస్ 2,500 రూపాయలు కేటాయించినట్టు నగర కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎర్రంనత్య వారాయణ ప్రకటించారు.

పాఠశాలలు కాలేజీలకు వెళ్ళే బాలికలను సంఘం వ్యతిరేక శక్తుల బారినుండి రక్షణ కల్పించే కార్యక్రమం కాంగ్రెస్ మహిళా విభాగం స్వీకరించగలదని ఆయన తన అభిప్రాయం ప్రకటించారు. ఈ విషయంలో పోలీసులు గైకొంటున్న చర్యలు చాలవని ఆయన అన్నారు.

శ్రీమతి అన్సం పరిఫ్ వందన సమర్పణ చేశారు

నెల్లూరులో గుడిసెల వాసుల తొలగింపు కార్యక్రమం వాయిదా

ముఖ్యమంత్రికి జి. సి. కొండయ్య విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 19 (ఎ.ఎన్ ఎస్)

శాసన సభ్యుడు శ్రీ జి. సి. కొండయ్య రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కామరాజ్ నాడార్, రెవెన్యూ పబ్లిక్ వర్క్సు శాఖల మంత్రులు శ్రీయుతులు ఎన్. రామచంద్రారెడ్డి ఎ. సి. సుబ్బారెడ్డి ప్రభృతులను నిన్న కలుసుకొని నెల్లూరు పట్టణంలోని గుడిసెల వాసులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇబ్బందులను వివరించి వారికి ఆశ్రయం కల్పించడానికి శాశ్వత పద్ధతులపై ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు చేయవలసిందని కోరారు.

గుడిసెల వాసులకు ఉండడానికి గృహావసతి చూపకుండా వారిని నివాసాలనుండి ఖాళీచేయించే పక్షంలో పెక్కు ఇబ్బందులకు గురికాగలదన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తంచేస్తూ ప్రత్యామ్నాయపు ఏర్పాట్లు జరిగేవరకు గుడిసెల వాసులతొలగింపు కార్యక్రమం అమలును వాయిదా వేయవలసిన అవసరమెంతైనా వున్నదన్నారు.

ఈ సందర్భంలో శ్రీ కొండయ్య దక్షిణ రైల్వే డివిజనల్ మేనేజరింగ్ డైరెక్టర్‌ను కలుసుకొన్నారు. గుడిసెల వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను సానుభూతితో పరిశీలించగలమని ముఖ్యమంత్రి శ్రీ కె బ్రహ్మానందరెడ్డి శ్రీ కొండయ్యకు తెలిపినట్టు తెలుస్తున్నది

అఖిలభారత గోసంవర్ధన సమ్మేళనం

నగరంలో రేపే ప్రారంభం

హైదరాబాద్, మార్చి 19

అఖిల భారత గోసంవర్ధన సమ్మేళనం ఈ నెల 21, 22, 23 తేదీలలో హైదరాబాదు లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో జరుగుతుందని సమ్మేళనం కార్యదర్శి శ్రీ నలిన్ మెహతా నేడిక్కడ ప్రకటించారు. అఖిల భారత గోసంవర్ధన సమ్మేళనాన్ని ఈ నెల 21 వ తేదీ ఉదయం 9 గంటలకు ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ప్రారంభిస్తారు. ఈ కార్యక్రమాని కి శ్రీ యు.ఎన్. ఢేబర్ అధ్యక్షత వహిస్తారు. ప్రధాని శాస్త్రి సమ్మేళనాన్ని ప్రారంభించిన తర్వాత కూడా సదస్సులోవుండి గోసంరక్షణ విషయంలో ప్రతినిధులు తెలుపు అభిప్రాయాలను వింటారని శ్రీ మెహతా తెలిపారు.

కేంద్ర మంత్రులు సర్వ శ్రీ సి. సుబ్రహ్మణ్యం, నీలంసంజీవరెడ్డి రామోదరం సంజీవయ్య, డాక్టర్ మహీలా నయ్యర్, ఉపమంత్రులు శ్రీ షానవాజ్ ఖాన్, వి. ఎస్. మూర్తి, మహారాష్ట్ర శాసన మండలి అధ్యక్షులు శ్రీ వి.ఎస్. పాగే, అస్సాం అసెంబ్లీ స్పీకర్ శ్రీ మహేంద్ర మోహన్ చౌదరి, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ ల ముఖ్యమంత్రులు శ్రీ కామ్రహ్మానందరెడ్డి, శ్రీ మోహన్ లాల్ సుఖాడియా, పంజాబ్, మద్రాస్ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ మంత్రులు శ్రీ యుక్తులు దర్బారాసింగ్, కె. కక్కన్, ఎ. ఇలరామిరెడ్డి, మైసూరు రెవెన్యూ పశు సంవర్ధక శాఖల మంత్రి శ్రీ యం. వి. కృష్ణప్ప గోసంవర్ధన సమ్మేళనానికి హాజరు కాగలరని తెలుస్తున్నది.

ఈ సందర్భంలో నిర్వహించే అఖిల భారత పాలిగుండి పోటీల విజేతలకు రాష్ట్రగవర్నర్ శ్రీ పట్టం కానుపిస్తే బహుమతి ప్రదానం చేస్తారు.

నేడే చూడండి
పాండవ వనవాసము
దర్శకత్వం: G. కామేశ్వరరావు, నిర్మాత: A. S. R. ఆంజనేయులు
సాగర్-హైదరాబాద్ ప్యారడైజ్-సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు

నేడేచూడండి! నేడేచూడండి!

చందమామవారి
దొరికితే దొంగలు
కళ్ళకుండు
వి.సుబ్రహ్మణ్యం
నవయుగ
కమల్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్ — రామా వరంగల్
నేడు, రేపు 4 ఆటలు
10-00, 2-00, 5-45, 9-30

నేటిరాత్రి! నేటిరాత్రి!
రెండుదిగేటర్లు ప్రేక్షకులతో క్రిక్కిరిపోతున్నాయ్. ఈ సంవత్సరంలో వచ్చిన చిత్రాలలో మిక్కిలి ఆహ్లాదం కలిగించే చిత్రమని ప్రజలు కొనియాడుతున్న
అమ్మన్ కళామందిర్ వారి
టార్జాన్ అండ్ కింగ్ కాంగ్
కళా: ముంతాజ్ రణధావె, జేలాలోక్, భగవాన్, మకిలాబాబుభూపాలి, మల్ల యోధులు, కింగ్ కాంగ్, క్రిస్టన్ కిల్లర్ డోబాబ్లాక్, చాలాసింగ్, (అతిథినటులు)
దర్శకత్వం ఎ. షంషీర్ — సంగీతం రాబిన్ బెనర్జీ
అశోక్-హైదరాబాద్ — మినర్వా-సికింద్రాబాద్
నేడు, రేపు 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30
— న్యూ వరి గమ్ పిక్చర్స్ రిలీజ్ —

నేడే
రవీంద్రభారతిలో
కమల. బృందం వారి
(భరత నాట్యం)
ది వజీర్ సుల్తాన్ టొబాకో కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో
ఇందిర సేవాసదనం సహాయార్థం
టిక్కెట్లు థియేటరువద్ద లభించును
రు. 10, 5, 3, 2
ఫోన్: 33672
వివరాలకు. (ఎంక్వయిరీ) 72130
★
రేపు
టి. ఆర్. మహాలింగం
(ఫ్లూట్ వాద్యం)
నిర్వాహకులు ఈశ్వరకళా ఇంప్రెసేరియోస్